ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY

వరంగల్ రూరల్

20 ఆదివారం 27, ఆగస్టు 2017

- జిల్లాలో నవరాత్రి వేడుకల షురూ..
- వాడవాడలా కొలువైన గణనాథులు
- ఉప్పొంగుతున్న భక్తిభావం..
- మార్మోగుతున్న గణపతి నామస్మరణ

విఘ్నాలు తొలగించు..
వినాయక


పరకాలలో కన్యకాపరమేశ్వరి దేవాలయంలో ఏర్పాటు చేసిన వినాయకుడి విగ్రహం


పరకాలలో పోపా ఆధ్వర్యంలో కొలువైన గణనాథుడు

దివి నుంచి దిగివచ్చి దివ్యాశీస్సులు అందిస్తూ.. విఘ్నాలను తొలగించి.. విజయాలను కలిగిస్తూ.. భక్తితో కొలిచినవారికి కొంగు బంగారమై.. ముక్కోటి దేవుళ్లలో ఆదిదేవుడిగా అగ్రతాంబూలం అందుకుంటున్నవాడు.. పార్వతీసుతుడు వినాయకుడు. వినాయక చవితి పర్వదిన వేళ గణపతి నవరాత్రోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. భక్తిశ్రద్ధలతో వాడవాడలా బొజ్జ గణపయ్యలను నిర్వాహకులు ఆయా మండపాల్లో ప్రతిష్ఠించారు. మండపాలను సర్వాంగ సుందరంగా ముస్తాబుచేశారు. వివిధ రూపాల్లో కొలువుదీరిన విఘ్నేశ్వరుడికి భక్తులు ప్రణమిల్లుతూ ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. జిల్లాలో ఎటు చూసినా ఆధ్యాత్మిక శోభ ఉట్టిపడుతోంది. ఏ వీధి చూసినా భక్తిభావం ఉప్పొంగుతోంది. పల్లెలు గణపతి నామ స్మరణతో దద్దరిల్లుతున్నాయి.


నర్సంపేటలోని 13వ వార్డులో కొలువైన విఘ్నేశ్వరుడు

లోపలి పేజీల్లో

Sunday SPECIAL

6

అరుదైన క్షేత్రం
పంచలింగాల గుడి

- కాకతీయుల కాలంలో పంచలింగాల శివాలయానికి వైభవం
- దేశంలోనే అరుదైన ఆలయంగా గుర్తింపు..
- గత కీర్తిని పట్టించుకోని పాలకులు, పురావస్తు శాఖ
- ఆత్మకూరులో కాలగర్భంలో కలుస్తున్న కళా సంపద
- రూ.2కోట్లు కేటాయిస్తే.. పూర్వ వైభవం




ఆత్మకూరులో ఆలయం

నర్సంపేటను జిల్లా కేంద్రం చేయాలి..

'నర్సంపేట దిగ్బంధన'లో టీడీపీ జాతీయ కార్యదర్శి రేవూరి ప్రకాశ్‌రెడ్డి



నర్సంపేటలో ఆందోళన చేస్తున్న టీడీపీ నేతలు

7



WANTED



★ మా వెల్నెస్ సెంటర్‌లో పని చేయుటకు వాక్చాతుర్యం గల లేడీ ఆఫీసర్ ఇంచార్జ్ & మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. ఎలాంటి అర్హత అవసరం లేదు. అమృత థియేటర్ దగ్గర హన్మకొండ, సంప్ర: 9063499966
AJW-395965

★ కిరాణం షాపులో పనిచేయుటకు అనుభవం కలిగిన గుమస్తాలు కావలెను. వరంగల్ వారికి ప్రాధాన్యత. మణికంఠ కిరాణం, అండర్ బ్రిడ్జి రోడ్, వరంగల్. సెల్: 9908883258
JW-212

★ సక్సెస్ ఫుల్‌గా రన్ అవుతున్న పాఠశాలను మరింత డెవలప్‌మెంట్ చేయడం కోసం ఇన్వెస్ట్‌మెంట్ చేసే సామర్థ్యం ఉన్న పార్ట్‌నర్స్ (వర్కింగ్ / స్లీపింగ్) కావలెను. గోపాల్‌పూర్, హన్మకొండ. సంప్ర: 7981369597
AJW- 395971

★ Wgl, Hnk, Kzpt లోకల్‌లో పనిచేయుటకు అర్హులైనా సెక్యూరిటీగార్డ్స్ M/F టెలికాలర్స్, రిసెప్షనిస్ట్, సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ అర్హులైనా కావలెను. జీతం : 6000 నుండి 10,000/- వరకు పూర్తి వివరాలకు సంప్ర : 8008069072
AJW- 395735

★ GNM - నర్సులు మరియు ఆయాలు కావలెను. Cont: గార్డియన్ హాస్పిటల్, Opp: L.B కాలేజ్, ములుగు 'X' రోడ్, వరంగల్.
AJW-223

★ హన్మకొండలో గల ప్రముఖ ప్లెక్స్ ప్రింటింగ్ షాపులో వర్క్ చేయుటకు Photoshop డిజైనర్ కావలెను. అనుభవం గల వారికి జీతం: 10,000/-లు, సంప్ర: 9177455451, 8522023535
AJW-3806

★ పాఠశాలలో / ఇంటిలో పని చేయుటకు భార్యాభర్తల జంట కావలెను. వసతి మరియు (02) పిల్లలకు విద్య ఉచితంగా ఇవ్వబడును. జీతం రూ: 5000+5000/-. సంప్ర: 8886061234, 9885552497
AJW-404954

★ నయీంనగర్‌లో నూతనంగా ఏర్పాటు చేయాలనుకుంటున్న మెస్‌లో పని చేయుటకు మాస్టర్‌కుక్ మరియు మెస్ వర్కర్స్ కావలెను. సంప్ర: 9700999786
AJW-395966

★ ప్రముఖ సంస్థ (HNK) సుబేదారి నందు పనిచేయుటకు లేడీ రిసెప్షనిస్ట్ కావలెను. వ: 20–30 Years అ: 10th to డిగ్రీ. Cont: 7032860151
AJW-10949

➾ సిరిభూమి డెవలపర్స్ నందు మార్కెటింగ్ చేయుటకు స్త్రీ/పు అభ్యర్థులు కావలెను. ఆకర్షణీయమైన జీతం. సంప్ర: A-49, మధురానగర్, వెంగళరావునగర్, అమీర్‌పేట, హైదరాబాద్. ఫోన్ : 9885122345, 8897544844
AJG-400908

★ I-IV విద్యార్థులను 6 pm - 8.30 pm వరకు చదివించుటకు అనుభవజ్ఞులైన లేడీ ట్యూటర్స్ కావలెను. సంప్ర: శరత్ ట్యుటోరియల్స్, గోపాలస్వామి గుడి దగ్గర, వరంగల్. సెల్ : 9949202402
AJW-2784

★ Ward Boys (2 pm - 10 pm) & GNM's for Balaji Hospital, SVN Road Opp : RamLaxman Theatre, WGL. Cont : 9963641616, 0870-2501919
AJW-10947

★ తెలంగాణ టెక్నో వరల్డ్ సేఫ్టీ ఇనిస్టిట్యూట్ కోసం మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. సంప్ర: 8919504291, 7330993746
AJW-229

WANTED

★ ప్రముఖ సూర్య IVF సెంటర్‌లో పనిచేయుటకు నర్సులు / కాంపౌండర్స్ (Male) కావలెను. విజయ టాకీస్ ఎదురుగా, హన్మకొండ. సెల్ : 9652527171
AJW-225

★ వంట మనిషి ఆడ అయిన మగ అయిన మార్నింగ్ 5 to 10 లోపు 5 గురికి వంట చేయుటకు వంట మనిషి కావలెను. వంట అయ్యగారు శ్రీధర్, వరంగల్ సెల్ : 9849126791
AJW-405016

★ హన్మకొండ లోకల్‌లో పనిచేయుటకు అనుభవం గల డ్రైవర్ కావలెను. జీతం : 10,000/-. సంప్ర: 9246899594
AJW-395979

★ ANM / GNM Sisters, B.Sc Nursing Sisters కావలెను. 6 గంట డ్యూటీ, 8-12,000 Salary. శ్రీదేవి హాస్పిటల్, విజయ టాకీస్ ప్రక్క గల్లీ, కాకాజీ కాలనీ, హన్మకొండ. సెల్ : 9550155888
AJW-395980

TO-LET



★ # 1-7-1589 శ్రీనివాస నగర్ హనుమాన్ టెంపుల్ ఎదురుగా డబుల్ బెడ్ రూమ్, కిచెన్, హాల్ 24గంటల నీటి వసతి 3rd Floor Rs:5500/- కిరాయికి ఇవ్వబడును. సంప్ర: 9395561655, 9490157175
AJW-395699

★ Spacious Family Portion with All Facilities Including Car Parking, H.No : 2-5-721, Opp : Raman High School, Subedari, Hanamkonda. Cont : 9390120460, 7288894096
AJW-395915

★ వరంగల్ దేశాయిపేట్ రోడ్ శ్రీనివాస కాలనీలో 2BHK ఇండిపెండెంట్ హౌస్ కిరాయికి ఇవ్వబడును. Rent 10,000 Rs. Cont: 9849223070
AJW-405009

★ వరంగల్ RNT రోడ్ చౌరస్తా కాసం పుల్లయ్య 1st Floor 2000 Sft ఆఫీసులకు, బ్యాంకులకు, రిటైల్ షాపులకు కిరాయికి ఇవ్వబడును. పార్కింగ్ సౌకర్యం కలదు. సంప్ర: 9247444742, 7386370696
AJW-5945

★ 3 BHK Flat available for Rent. Srinivasa Colony, Behind Sumangali Function Hall, Hanamkonda. Cell : 7893279159, 7396083929
AJW-10947

★ Tolet Office or House in Kakatiya Colony 1500 Sft 2 BHK Front & Pooja Room with Putti Cubbord. Cont : 9849549468
AJW-240

RENT / LEASE

★ HNK. కొత్తూరుజెండా-కుమార్‌పల్లి రోడ్డులో 4 అంతస్తుల New బిల్డింగ్ (Each ఫ్లోర్ 1850 Sq.Ft) గలది లాంగ్‌టర్మ్ లీజుకు/అద్దెకు స్కూల్స్/హాస్టల్స్ / బ్యాంకులకు / మెడికల్ షాపులకు / స్కూల్స్‌కు / ట్యూటోరియల్స్‌కు / ప్రభుత్వం & ప్రైవేట్ ఆఫీసులకు లీజుకు/అద్దెకివ్వబడును. సంప్ర: 9032473508. renthnk@gmail.com
AJW-2256

ఓంకార్ మినీ ఫంక్షన్ హాల్

★ ఓంకార్ మినీ ఫంక్షన్‌హాల్ నందు అన్ని సౌకర్యాలతో A/C, Non A/C కలిగియున్న మినీ ఫంక్షన్‌హాల్‌లో వివాహపుట్టినరోజులు, బర్త్‌డే ఫంక్షన్స్‌కి, మీటింగ్స్‌కి ఫంక్షన్‌హాల్‌కి కలదు.సంప్ర: ఓంకార్ మినీ ఫంక్షన్‌హాల్, సుబేదారి, HNK, DIG బంగ్లా. Cont: 9160355000
AJW-10948

HOUSE/PLOT/ LAND FOR SALE



★ గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలో అభివృద్ధి చేసిన కుడా ఆమోదించిన లే అవుట్ ప్లాట్లు కై సం.ప్ర : 9032111600
AJW-386969

★ బీబీనగర్ ఏరియాలో హైవే ప్రక్కన HMDA లే అవుట్‌లో గేటెడ్ కమ్యూనిటీలో కేవలం 28 లక్షల 50 వేలకే ఫుల్ ఫర్నిచర్ హౌస్ (AC, T.V. ఫ్రిజ్, సోఫాసెట్, బెడ్‌లతో Ex Free) అమ్మకానికి కలవు. ఓపెన్ ప్లాట్లు కలవు. సంప్ర: 9010230303
AJW-395849

★ ప్రకాశ్‌రెడ్డి పేటలో 250 చ॥గజాల 4 ప్లాట్లు 29 1/2 X 76 Sft 30 Ft రోడ్ గల ప్లాట్లు మరియు 311 చ॥గ॥ ప్లాటు 40 X 70, 20 Ft రోడ్ గల ప్లాటు అమ్మబడును. సంప్ర : 7396864705, 9849630690
AJW-395892

★ Shivanagar రైల్వే స్టేషన్ దగ్గర 40 X 60 ప్లాట్ ఉత్తరం ఫేస్ అమ్మబడును. సంప్రదించండి : 9849147469, 7075329428
AJW-395835

★ వరంగల్ సిటీ సెంట్రల్ షాపింగ్‌మాల్‌లోని షట్టర్ నెం. 21 E/F 230 Sft గలది అమ్మకానికి కలదు. గార్డియన్ హాస్పిటల్ ప్రక్కన ములుగురోడ్. సంప్ర : 9030240970
AJW-395873

★ వరంగల్ గిర్మాజిపేట్‌లో 186 చ॥గ సెమి కమర్షియల్ Ground + 2 Floor Each Floor 1000 Sft (112 గజాలు కన్‌స్ట్రక్షన్ ఏరియా + 76 గజాల పార్కింగ్ ఏరియా. In Prime Location రైల్వేస్టేషన్, చౌరస్తా & హాస్పిటల్స్. Cell: 9866097209 నో బ్రోకర్స్
AJW-395831

★ HNK అయ్యప్ప గుడి (ములుగురోడ్డు) నిర్మల పైపుల ఫ్యాక్టరీ ముందు రోడ్డులో ఇల్లు అమ్మబడును. 100/Sq యార్డ్స్‌లో, 40 ఫీట్ రోడ్డు సింగిల్ బెడ్‌రూమ్ మరియు మీ సొంత స్థలములో S.F.T పద్ధతిలో కట్టి ఇవ్వబడును. సంప్ర: 7207172289
AJW-395962

★ HNK, 100 Ft రోడ్ (తులసి బార్ దగ్గర) Two Sides 30 Ft Road, LRS, Clear Title, 50 X 45, 245 yards square Corner ప్లాట్ అమ్మబడును.సంప్ర : 9700459171
AJW-395970

★ సమత వెంచర్స్ భీమారంలో 200 ఫీట్ల NH2 రింగ్ రోడ్‌లో 1000 గజముల ప్లాటు రోడ్ ఫేసింగ్ గలది అమ్మబడును. పక్కా రిజిస్ట్రేషన్ కలదు. సంప్ర: 9399913107, 8686904586
AJW-5945

★ సమత వెంచర్స్ వరంగల్ లక్ష్మీ టౌన్‌షిప్ దేశాయిపేట నుండి పైడిపల్లి మెయిన్‌రోడ్‌కు 1000, 1000 గజాల ప్లాట్లు అమ్మబడును. సంప్ర: 9399913107, 8686904586
AJW-5945

★ నర్సంపేట్ రోడ్ జాన్‌పీరీలు పెట్రోల్ పంప్ ప్రక్కన మేయిన్ రోడ్‌కు 565 గజాల North Facing ప్లాట్ అమ్మకానికి కలదు. సంప్ర॥ 8008552558
AJW-10947

★ వరంగల్ శ్రీ దుర్గేశ్వరస్వామి, గుడి వీధి నందు Ground Floor 3 షట్టర్స్ & 1st Floor 1 BHK & 2 BHK & 2nd Floor 2 BHK Lift సౌకర్యం కలదు అమ్మబడును. సంప్ర : 9396533159
AJW-405012

★ ఖిలా వరంగల్, ఖమ్మం రోడ్డు పెట్రోలు పంపుకు దగ్గరలోగల విద్యానగర్ కాలనీలో 201 Sq.yds తూర్పు ముఖంగా ఉన్న ప్లాట్ అమ్మకానికి కలదు. సంప్రదించండి. 9701317176, 9440605946
AJH-11576

FINANCE



హోంలోన్స్

★ హోంలోన్స్, ఇల్లు కట్టుకోవడానికి, కొనడానికి, మరియు మార్టిగేజ్ లోన్స్, మాడిఫైలోన్స్, మునిసిపల్ పర్మిషన్, IT రిటర్న్స్, సిబిల్‌స్కోర్ లేకున్న లోన్ ఇవ్వబడును. Cont: 7794824269, 9908716009
AJW-395964

గోల్డ్ ఫైనాన్స్

★ బంగారం బ్యాంకులలో గాని ఏ ఇతర ఫైనాన్స్ సంస్థలలో గాని తాకట్టు లోనికి విడిపించి మేమే కొనబడును. వారం సంప్రదించండి సెల్: 9550026206
AJW-405008

బాలాజీ ఫైనాన్స్

★ గోల్డ్ లోన్స్, పర్సనల్ లోన్స్, హౌసింగ్ లోన్స్, బిజినెస్ లోన్స్, IT రిటర్న్స్, G.S.T. లైసెన్స్, పాన్ కార్డ్ చేయబడును. బాలాజీ ఫైనాన్స్, వరంగల్. సెల్ : 9603070798, 8522825358
AJW-405011

AUTOMOTIVES




స్మూటి డ్రైవింగ్ స్కూల్

★ శ్రీమాత స్మూటి డ్రైవింగ్ స్కూల్ స్త్రీలకు స్త్రీచే డ్రైవింగ్ నేర్పించబడును. వారం రోజులలో నేర్పించబడును. గోపాలస్వామి గుడి దగ్గర, వరంగల్. సంప్ర : 9550875281, 7207358568
AJW- 405002

TELANGANA CAR'S

★ Alto-800 14, i10 12, Tavera B3 12, 9+1 Own Plate, Innova G4 10, Vista Q2 13, 14, Santro Xing 07, Ford Fieasta 11, Scorpio 07, Etios liva 12, Indica Ls Taxi 12, Maruthi-800 A/c LPG 03, Verna 07, Wagnor 07, మా వద్ద అన్ని రకాల కార్లు కొనబడును అమ్మబడును మరియు ఫైనాన్స్ సౌకర్యం కలదు. Cont : Mr. Gonela NagaRaju, Opp : Green Wood School, Hunter Road, WGL. Cell : 9849458142, 9703905398
AJW- 405013

తలంబ్రాలు



జ్యోతి మ్యారేజ్ బ్యూరో

★ రెడ్డి, కాపు, పద్మశాలి, వెలమ, SC, హిందూ, క్రిస్టియన్ & అన్ని కులాల మొదటి మరియు రెండవ సంబంధములు వెంటనే చూడబడును. అడ్రస్ : కాజీపేట, email : vijayamarriage@gmail.com. Cont : 9704899451, 8523883182
AJW-395681

EDUCATION / JOBS



TUTIONS

★ For Diploma B.Tech, Degree & Inter Students 100% Job Garantee Course. Spl Classes Maths Students, Kaleshwari Institute, Beside Vartha (Office), MG Road, Wgl. Cont : 9032857572, 8186050481
AJW-2783

EDUCATION

★ One Sitting / Year wise, 10th, Inter (NIOS), Degree, PG, MBA, MCA, Diploma, B.Tech & Ph.D, Exams is Aug / Sep Cont: Students College HNK Cell: 9347209489, WGL Cell: 9246898541
AJW-5950

కంప్యూటర్ శిక్షణతో జాబ్ గ్యారంటీ

★ ఒక నెలలోనే DTP శిక్షణ ఇచ్చిజాబ్ ఇవ్వబడును. CCA, DCA, PGDCA, Video & Audio & Editing కలదు. హంసలేఖ ఆర్ట్స్ క్రియేషన్స్ Opp: DIG బంగ్లా సుబేదారి HNK. Cell: 7981604859
AJW-10924

కేవలము 2 1/2 నెలల్లోనే ఇంటర్/డిగ్రీ

★ కేవలము 2 1/2 నెలల్లోనే ఇంటర్ / డిగ్రీ, బి.టెక్, ఎమ్.టెక్, MBA, M.Phil, Ph.D పూర్తి Eligible for Govt & Private Jobs. C/o DSR College, HNK. Cell : 9346634381
AJW-10963

స్పెషల్ కంప్యూటర్ కోర్సులు

★ PGDCA, MDTP, హార్డ్‌వేర్, ఇంటర్నెట్ మొ॥ 12, 6 నెల కోర్సులు 60, 30 రో॥ నేర్పబడును. శిక్షణ తర్వాత Govt. (R) సర్టిఫికేట్ ఇవ్వబడును. యునివర్సల్ కంప్యూటర్స్, వీణా బజార్, చౌరస్తా, హన్మకొండ. 9346465292
AJW-5952

యాక్టింగ్ డాన్స్ & యాంకరింగ్

★ 8 నుండి 80 సం॥ వారికి యాక్టింగ్, యాంకరింగ్, న్యూస్‌రీడింగ్ & డాన్స్ శిక్షణ ఇచ్చి T.V. & సినిమాలలో నటించే అవకాశం కల్పించబడును. హాస్టల్ కలదు. హంసలేఖ ఆర్ట్ క్రియేషన్స్, HNK. 7981604859
AJW-10964

ఫ్యాషన్ డిజైనింగ్ శిక్షణ

★ అన్నిక ఫ్యాషన్ డిజైనింగ్ బోటిక్ ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్‌లో ట్రైనింగ్ అయిన వెంటనే ఉపాధి కల్పించబడును మరియు బోటిక్ వర్కర్స్ కావలెను. సంప్ర॥ 9849999320, 9398345588
AJW-395976

ఫ్యాషన్ డిజైనింగ్ క్లాసెస్

★ హన్మకొండలోని ప్రముఖ లిడియా ఫ్యాషన్ బోటిక్ నందు మహిళల కొరకు ఫ్యాషన్ డిజైనింగ్ క్లాసెస్ నిర్వహించబడుచున్నవి. కోర్సు వివరాల కొరకు సంప్ర॥ 9390112228
AJW-395978

BUSINESS OFFER

☞ Wanted Town Wise Distributors in Telangana for FONICS LED LIGHTS with investment 25,000/- with good returns. Ph : 96666 00188.
AJB-398660

3 +2 స్కీం కలదు

ఆరోగ్య జ్యోతి



పైల్స్ & ఫిస్టులా

★ పైల్స్ & ఫిస్టులా, ఫిషర్ 99.9% సక్సెస్ For Ladies (ఆపరేషన్ లేకుండా) No Hospitalisation & No Complications సంప్ర : డా.జి.హేమలత, సెల్ : 9491819416, 9440428208
AJW-5942

SEXOLOGIST

★ అన్ని రకాల సెక్స్ సమస్యలు మరియు చర్మ వ్యాధులకు సంప్ర॥ డా॥ ఎల్. కృపాదానం, MD, DVL, DA, FCSEPI, FACS (USA), S.R. కాలేజ్ ప్రక్కన, కాకాజీ కాలనీ, హన్మకొండ. సెల్ : 9394337099
AJW-5953

శ్రీరాజరాజేశ్వర హోమియో క్లినిక్

★ ఎంతటి అసాధ్య వ్యాధులకైనను హోమియో చికిత్సకై సంప్ర: 28 సం॥ల Exp.Dr సి.హెచ్. జితేందర్ BHMS శ్రీరాజరాజేశ్వర హోమియో క్లినిక్, Opp: న్యూ బస్టాండ్ హన్మకొండ, సెల్: 9849117394
AJW-404957

ఉచిత హోమియో కన్సల్టేషన్

★ సోమవారము, శనివారము మాత్రమే కీళ్ల నొప్పులు, థైరాయిడ్, బి.పి, షుగర్, స్త్రీల సమస్యలు దీర్ఘ కాలిక సమస్యలకు సంప్రదించండి డా॥ S. సునీత, HNK మరియు WGL. Cont : 9502560802, 9908431655
AJW-3598

SEX SPECIALIST

★ ఆపరేషన్ లేకుండా వరిబీజం, అర్షమొలలు, అంగస్తంభన, శీఘ్రస్కలనం, అన్ని రకాల సెక్స్ వ్యాధులకు చికిత్స చేయబడును. అమియా క్లినిక్ డా॥ ఎ.కె. సర్కార్ B.A.M.S, Opp : వివేకానంద జూ॥ కాలేజ్ కాశిబుగ్గ, వరంగల్. సెల్ : 9032546528
AJW-3591

సెక్స్ & డయాబెటిక్ క్లినిక్

★ 35 సం॥రాల Exp. ప్రఖ్యాత హోమియో వైద్య నిపుణులు Dr. P.V. Goud, D.H.M.S. (OSM) I.C.R. (బొంబాయి) సెక్స్ బలహీనత, అంగము చిన్నదవుట మొ॥గు అన్ని దీర్ఘ వ్యాధులకు శాశ్వత చికిత్సకై సంప్ర॥ అలంకార్ జంక్షన్, హన్మకొండ. సెల్ : 9347971500
నోట్ : Sex & Diabetic Clinic in India గుర్తింపబడినది
AJW-395977

FOR SALE

★ వరంగల్ కాశిబుగ్గ చౌరస్తా 3 ఫ్లోర్ల గల M.S. బ్రదర్స్ రెడిమేడ్ షోరూమ్ ఫర్నిచర్ అమ్మకానికి కలదు. సంప్ర : 9396526555, 7993163634
AJW-405005

★ HNK, KLN Reddy Colony లో మంచి రన్నింగ్ కండిషన్‌లో ఉన్న KIDS & TOYS Shop ఫర్నిచర్‌తో సహా KIDS & TOYS షాపు అమ్మబడును. సంప్ర : 8686083830, 9246344886
AJW-395679

SHOP FOR SALE

★ Hanamkonda Prime Location లో మంచి రన్నింగ్ కండిషన్‌లో గల మెడికల్ షాపు అమ్మకమునకు కలదు. ఆసక్తి గలవారు సంప్ర : 8978909631
AJW- 395968

లేడీస్ హాస్టల్ అమ్మబడును

★ నర్సంపేటలో గల నెక్కొండ రోడ్‌లో మంచి రన్నింగ్ కండిషన్‌లో గల లేడీస్ హాస్టల్ అమ్మబడును. 30 Beds, 10 Members కలదు. పూర్తి వివరాలకు సంప్ర: 9885806174
AJW-395734

సెప్టెంబరు 19న టెక్నికల్ సర్టిఫికెట్ కోర్సు పరీక్ష

వరంగల్ రూరల్: జిల్లాలో నిరుద్యోగులకు 42 రోజుల పాటు డ్రాయింగ్, టైలరింగ్, ఎంబ్రాయిడరీ, లోయర్, అయ్యర్ గ్రేడ్‌లలో థియరీ శిక్షణ తీసుకున్న వారికి సెప్టెంబర్ 17న టెక్నికల్ సర్టిఫికెట్ కోర్స్ పరీక్షలను నిర్వహించనున్నట్లు జిల్లా విద్యాశాఖాధికారి కె.నారాయణరెడ్డి తెలిపారు. గతంలో కొంతమంది పరీక్షలు రాయగా అందులో ఫెయిల్ అయిన వారికి ఈ పరీక్ష నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు. సెప్టెంబర్ 17న ఉదయం 11గంటల నుంచి మధ్యాహ్నం 1గంట వరకు ఎడ్యుకేషనల్ సైకాలజీ స్కూల్ అడ్మినిస్ట్రేషన్, మధ్యాహ్నం 2గంటల నుంచి 3 గంటల వరకు మెథడ్స్ ఆఫ్ టీచింగ్ జనరల్, మధ్యాహ్నం 3.30 గంటల నుంచి 4.30గంటల వరకు మెథడ్స్ ఆఫ్ టీచింగ్ స్పెషల్ పరీక్ష నిర్వహిస్తున్నామన్నారు. పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు వారి హాల్ టికెట్స్‌ను సెప్టెంబర్ 9న www.bse telangana.org ఆన్‌లైన్ ద్వారా పొందాలని తెలిపారు. ఫెయిలైనవారు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోగలరని కోరారు.

భార్యను హత్య చేసిన భర్త అరెస్టు

నర్సంపేట టౌన్ : భార్యను హత్య చేసిన కేసులో భర్తను అరెస్టు చేసినట్లు నర్సంపేట టౌన్ సీఐ దేవేందర్‌రెడ్డి తెలిపారు. స్థానిక పోలీస్ స్టేషన్‌లో శనివారం విలేకరుల సమావేశంలో వివరాలను వెల్లడించారు. పట్టణంలోని హనుమాన్ టెంపుల్ వెనుక వీధిలో పర్శసంపత్- మమత(35)దంపతులు నివసిస్తున్నారు. వీరికి సాయికృష్ణ, స్వాతి పిల్లలు ఉన్నారు. సంపత్ ఐదు సంవత్సరాల క్రితం అదనపు కట్నం కోసం మమతను వేధింపులకు గురి చేశాడు. దీంతో ఆమె నర్సంపేట పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. పోలీసులు కేసు నమోదు చేయగా కొన్ని రోజులు జైలుకు వెళ్లి వచ్చాడు. అయినా కూడా సంపత్‌లో మార్పు రాకపోవడంతో మృతురాలు 2014లో నర్సంపేట కోర్టులో మెయింటనెన్స్ కేసు వేసింది. కోర్టువాయిదాలకు హాజరుకాకపోవడంతో సంపత్‌పై వారెంట్ జారీ అయ్యింది. హైదరాబాద్‌లో ఉంటున్న సంపత్ ఈ నెల 21న భార్య వద్దకు వచ్చి కేసు విషయంలో రాజీపడాలని గొడవపడ్డాడు. భార్య తన మాట వినకపోవడంతో ఆగ్రహించిన సంపత్ భార్యను రోకలిబండతో తలపై బాదాడు. దీంతో మమత అక్కడికక్కడే మృతి చెందింది. మృతురాలి తండ్రి నర్సయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు. పరారీలో ఉన్న సంపత్‌ను శనివారం నర్సంపేటలో పట్టుకొని అరెస్టు చేసినట్లు సీఐ వెల్లడించారు.


నిందితుడిని చూపుతున్న సీఐ

చికిత్స పొందుతూ వృద్ధుడి మృతి

శాయంపేట: గాయపడిన ఓ వృద్ధుడు ఎంజీఎం ఆస్పత్రిలో చికిత్స పొందుతూ శుక్రవారం రాత్రి మృతి చెందాడు. ఎస్సై నరేష్‌కుమార్ కథనం ప్రకారం... పరకాల మండలం అలియాబాద్‌కు చెందిన కటకం సాంబయ్య(65) మాందారిపేట గుట్టలోని సాంబరెడ్డికి చెందిన స్టోన్ క్రషర్‌లో నైట్‌వాచ్‌మన్‌గా పనిచేసేవాడు. శుక్రవారం ఇంటి నుంచి సైకిల్‌పై వస్తున్న క్రమంలో గోవిందాపూర్ స్టేజీ సమీపంలో టాటాఏస్ వాహనం వెనుక నుంచి ఢీకొట్టింది. గాయపడిన సాంబయ్యను 108 అంబులెన్స్‌లో ఎంజీఎం ఆస్పత్రికి తరలించారు. మృతుడి సోదరుడు ఫిర్యాదు మేరకు కేసునమోదు చేశామని ఎస్సై తెలిపారు.

ఓపెన్‌దరఖాస్తుల ఆహ్వానం

పరకాల : ఓపెన్ టెన్త్, ఇంటర్ 2017-18విద్యా సంవత్సరాలకుగాను దరఖాస్తు చేసుకోవాలని శారద విద్యాలయ హైస్కూల్ ప్రిన్సిపాల్ మార్క సత్యనారాయణ శనివారం ఓ ప్రకటనలో కోరారు. సెప్టెంబర్ 4వ తేదీ దరఖాస్తులకు చివరి రోజని.. ఆసక్తి ఉన్న విద్యార్థులు పట్టణంలోని శారద స్కూల్‌లో దరఖాస్తులు పొందగలరని తెలిపారు. మరిన్ని వివరాలకు 9652177306 నంబర్‌ను సంప్రదించాలని ఆయన తెలియజేశారు.

‘గౌడ సంఘం సంక్షేమానికి కృషి చేయాలి’


నియామక ఉత్తర్వులు అందజేస్తున్న రామకృష్ణగౌడ్

దామెర: గౌడ సంఘం సంక్షేమం కోసం శక్తి వంచన లేకుండా కృషి చేయాలని తెలంగాణ గౌడ సంఘం జిల్లా అధ్యక్షుడు గండు రామకృష్ణగౌడ్ అన్నారు. శనివారం మండలంలోని దుర్గంపేట గ్రామంలో సంఘమిత్ర సంఘం కార్యాలయ ఆవరణలో సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన గండు రామకృష్ణగౌడ్ మాట్లాడుతూ గౌడులు సమాజంలో అన్ని విధాలుగా వెనక బాటుకు గురయ్యాయరని ఆవేదన వ్యక్తం చేశారు. సంఘటితంగా సమస్యలు, హక్కులు సాధించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శిగా పూజారి వెంకటనారాయణగౌడ్(నియమించినట్లు ఆయన ప్రకటించాడు. సమావేశంలో సదానందంగౌడ్, మండల అధ్యక్షుడు సాంబయ్యగౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ సాంబమూర్తిగౌడ్, గండు సంపత్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

పేలిన గ్యాస్ సిలిండర్


వంటగదిలో పేలిన సిలిండర్

నెక్కొండ: మండలంలోని వెంకటాపురంలో కొండపల్లి వెంకటేశ్వర్లు ఇంట్లో శనివారం గ్యాస్‌సిలిండర్ పేలినట్లు గ్రామస్థులు తెలిపారు. ఇంట్లో ఉన్న వంట సామాగ్రి, తలుపులు దగ్ధం కావడంతో దాదాపు రూ.25 వేల వరకూ ఆస్తి నష్టం జరిగింది. గ్యాస్ స్టౌవ్ పైపు లీక్ అవ్వడంతో ఈ ప్రమాదం జరిగిందని గ్రామస్థులు చెప్పారు. ఈ సమయంలో ఇంట్లో ఎవరు లేక పోవడంతో ఎలాంటి ప్రాణనష్టం జరుగలేదు.

భార్య మందలించిందని భర్త ఆత్మహత్య

చెన్నారావుపేట: భార్య మందలించిందని భర్త ఆత్మహత్య చేసుకున్న సంఘటన శనివారం మండలంలోని పాపయ్యపేట గ్రామ శివారు నడిమితండాలో జరిగింది. ఏఎస్సై షఫీ కథనం ప్రకారం.. ఇదే తండాకు చెందిన భూక్య బాలు(35) ఇంటి వద్దనే ఉంటూ పని పాట లేకుండా తిరుగుతున్నాడు. భార్య అనూష పని చేయమని మందలించటంతో క్షణికావేశానికి గురైనా బాలు ఇంట్లో ఉన్న పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడినట్లు తెలిపారు. మృతుడి బంధువుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని మృతదేహాన్ని పోస్టుమార్టంకు తరలించినట్లు ఏఎస్సై తెలిపాడు.



సినిమాలు

● **పరకాల**

జయ డీలక్స్ : జయ జానకీ నాయక

కాకతీయ : లై

నటరాజ్ : నక్షత్రం

● **నర్సంపేట**

రాంరాజ్: : నేనే రాజు నేనే మంత్రి

జయశ్రీ : ఫిదా

అరవింద : జయ జానకీ నాయక

ప్రకటన

ఇందు మూలముగా సమస్త ప్రజలకు తెలియజేయునది ఏమనగా నా క్లయింట్ శ్రీ సామర్ల నరేంద్ర ప్రసాద్, తండ్రి ప్రేమ్ సుఖ్‌దాస్, వయస్సు: 63 సం॥లు, వృత్తి: వ్యాపారము, నివాసము: ఇంటి నెం. 3-13-47 కుమార్‌పల్లి, హన్మకొండ, వరంగల్ గారికి శ్రీ పోకల శంకరయ్య, తండ్రి: మాణిక్యం, వయస్సు: 82 సం॥లు, వృత్తి: వ్యవసాయం, ఇ.నెం. 7-20, నివాసం: రఘునాథ్‌పల్లి గ్రామం, జనగాం జిల్లా వారు వ్యవసాయ భూమి సర్వే.నెం. 271/ఏ/1, 371/ఇ/అ మరియు 271/ఆ లో గల విస్తీర్ణము ఎ. 2-00 లు పోకల శంకరయ్య గారి పేరున పట్టాదారు పాస్ పుస్తకము నెం. 6673 పట్టా నెం. 1124 యూనిక్ ఐ.డి.నెం. 2107011001124 ప్రకారము రెవెన్యూ రికార్డులో నమోదు అయినటువంటి భూమిని నా క్లయింటు కొనుటకు నిర్ణయించుకొని అందుకు బయానగా కొంత మొత్తం ను ఇవ్వడానికి సిద్ధముగా ఉన్నారు.

కావున ఇట్టి భూమిపై ఎలాంటి ఆక్షేపణలు గాని ఋణతాకట్టులు గాని ఉన్నచో ఈ ప్రకటన వెలువడిన తేది నుండి (7) దినములలోగా ఆధారపూరిత సాక్ష్యములతో ఈ దిగువ చిరునామాకు తెలియజేయగలరు. గడువు ముగిసిన పిదప వచ్చునటువంటి అభ్యంతరములు చెల్లనేరనివిగా పరిగణించి ఎలాంటి ఆక్షేపణలు లేవని నా క్లయింటు భావించి సదరు ఆస్తి యొక్క రిజిస్ట్రేషన్ వ్యవహారములు పూర్తి చేసుకొనగలరు.

హద్దులు : తూర్పు: PWD రోడ్డు, **పడమర:** అమ్మినవారి వ్యవసాయ భూమి, **ఉత్తరము:** గిరిదారి వ్యవసాయ భూమి, **దక్షిణం:** 25 ఫీట్ల రోడ్డు.

ఇట్లు: సం/- బి. రాజేంద్ర కుమార్, అడ్వకేట్
H.No: 3-10-76, రెడ్డికాలనీ, హన్మకొండ-506001
వరంగల్ జిల్లా.

TENDER NOTIFICATION
OFFICE OF THE EXECUTIVE ENGINEER, SARVA SHIKSHA ABHIYAN WARANGAL

Tender Notice No.EE/TSSA/WGL /NIT / 38-97 / 2017-18. Dated26.08.2017

Name of the works: Construction of 2BHK houses in kolukonda, peddamadur, Appireddipally and Ramachandrapuram villages of Devaruppula (M) of palakurthy constituency in Jangaon District.

Full details can be viewed at https://eprocurement.govt.in

1.	Bid documents download starts from	26.08.2017	After 5.00PM
2.	Bid documents download end date	04.09.2017	Up to 3.00 PM
3.	Last date for submission and receipt of bids	04.09.2017	Up to 3.30 PM
4.	Price Bid Opening Date & Time	04.09.2017	After 4.00PM

Contact details: Mobile No.9705293645, 9885844499
Executive Engineer, TSSA-Warangal

మతాతీత సాయి మెడిటేషన్ సెంటర్
(శ్రీ భద్రకాళి దేవస్థానం దగ్గర) వరంగల్ పట్టణము

పూజా సామాగ్రి & క్యాంటీన్, పుస్తకములు, క్యాసెట్లు, బొమ్మలు, ప్రసాదములు లైసెన్స్ హక్కు కొరకు సీల్డ్ టెండర్-కం-బహిరంగ వేలము ప్రకటన. **తేది : 06-09-2017 బుధవారం రోజున మధ్యాహ్నం 12-05 ని॥లకు**

క్ర.సం	పాట వివరం	పాట కాలపరిమితి	ధరావతు సొమ్ము
1	ప్రసాదములు	07-9-2017 నుండి 06-09-2018 వరకు	రూ॥ 50,000/-
2	పుస్తకములు, బొమ్మలు & క్యాసెట్ల అమ్మకం లైసెన్స్	18-9-2017 నుండి 17-09-2018 వరకు	రూ॥ 50,000/-
3	పూజా సామాగ్రి & క్యాంటీన్	07-9-2017 నుండి 06-09-2018 వరకు	రూ॥ 50,000/-

2017-2018 సం॥నకు పూజాసామాగ్రి & క్యాంటీన్, పుస్తకములు, బొమ్మలు, క్యాసెట్లు, ప్రసాదముల లైసెన్సు హక్కుల సీల్డ్ టెండర్-కం-బహిరంగ వేలములో పాల్గొనదలచిన వారు తేది : 03-09-2017 ఆదివారం నుండి 05-09-2017 మంగళవారం సాయంత్రం 5-00 గం॥ల వరకు సంస్థ యొక్క కార్యాలయములో రూ॥ 500/-లు చెల్లించి టెండర్ షెడ్యూల్ పొందవచ్చును. పూర్తి చేసిన టెండర్ షెడ్యూల్స్ మొత్తం తేది 06-09-2017 బుధవారం ఉదయం 11-00 గం॥ల నుండి 12-00 గం॥ల వరకు స్వీకరించబడును తదుపరి వచ్చిన టెండర్ షెడ్యూల్స్ స్వీకరించబడవు. ఇతర వివరములకు సంస్థ కార్యాలయం నందు సంప్రదించగలరు.

సం/- కోర్టు కమీషనర్

ఆంధ్రజ్యోతి
4
నర్సంపేట
●వరంగల్ రూరల్
ఆదివారం
27 ఆగస్టు 2017

ఎన్‌పీఆర్‌డీ రాష్ట్ర సహాయ కార్యదర్శిగా అడ్డ రాజు

నల్లబెల్లి: మండలంలోని నందిగామ గ్రామానికి చెందిన అడ్డరాజు వికలాంగుల హక్కుల జాతీయ వేదిక (ఎన్‌పీఆర్‌డి) రాష్ట్ర సహాయకార్యదర్శిగా నియమితులైయ్యారు. ఈమేరకు ఇటీవల హైదరాబాద్‌లో జరిగిన వేదిక సమావేశంలో జాతీయ కన్వీనర్ టి. రాజేందర్, రాష్ట్ర అధ్యక్షప్రధాన కార్యదర్శులు పిల్లి అంజయ్య, మహ్మద్ మున్నా జిల్లా నుంచి రాజుకు నియమకపు పత్రాన్ని అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వికలాంగుల సమస్యల పరిష్కారం కోసం పాటుపడతానన్నారు.

జైబోలో గణేశ్ మహరాజ్‌కి జై


నర్సంపేట 18వ వార్డులో గణపతికి పూజలు చేస్తున్న కౌన్సిలర్ దంపతులు


చెన్నారావుపేటలో వినాయకునికి పూజలు చేస్తున్న దృశ్యం


ఖానాపురం మండల కేంద్రంలో గణపతి పూజలో పాల్గొన్న ఆదర్శయూత్ సభ్యులు


దుగ్గొండి మండలం వెంకటాపూర్‌లోని బీసీ కాలనీలో ఏర్పాటు చేసిన గణపతి

విఘ్నాలు తొలగించే శక్తి ఒక్క వినాయకుడికే ఉంది. అందుకే ప్రతీ సంవత్సరం వైభవంగా జరుపుకునే పండుగల్లో ఎంతో విశిష్టత కలిగిన వినాయక చవితి వేడుకలను నర్సంపేట ప్రాంత ప్రజలు శుక్రవారం వైభవంగా ప్రారంభించారు. వేద పండితుల మంత్రోచ్చరణలతో 21 రకాల ప త్రులతో పూజలు నిర్వహించారు. ఖానాపురం, చెన్నారావుపేట, నెక్కొండ, దుగ్గొండి, నల్లబెల్లి మండలాల్లో యువకులు,పిల్లలు,పెద్దలు వాడవాడలో కొలువుదీరిన గణపతుల వద్దకు భక్తులు చేరుకొని ప్రత్యేక పూజలు చేశారు


దుగ్గొండి మండలంలోని శివాజీనగర్‌లో పూజాలు చేస్తున్న జడ్పీటీసీ రజిత రాజేశ్వర్‌రావు


నెక్కొండలోని అంబేద్కర్ సెంటర్‌లో విగ్రహం వద్ద పూజల్లో పాల్గొన్న భక్తులు


నల్లబెల్లి మండలంలో రుద్రగూడెంలో వినాయక విగ్రహనికి పూజలు చేస్తున్న భక్తులు

మాధన్నపేట చెరువుకట్టకు పొంచి ఉన్న ప్రమాదం

నర్సంపేట : మండలంలో వేలాది ఎకరాల పంట భూములకు సాగునీరు అందించే మాధన్నపేట చెరువు కట్టకు ప్రమాదం పొంచి ఉందని తెలిసి ఆయకట్టు రైతులు ఆందోళ న చెందుతున్నారు. ఇటీవల కురిసిన వర్షాలకు చెరువు మత్తడిపోసే స్థితికి చేరుకుంది. కొన్నేళ్ల క్రితం తూముకు భిగించిన షెటర్ రాడ్డు విరిగి తూము లోపలి భాగంలో పడిపోయింది. దీంతో నీటిని విడుదల చేసే అవకాశాలు లేకపోవడంతో నీటి మట్టం పెరిగితే కట్టకు గండిపడే ప్రమాదం ఉందన్నారు. వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు నాడెం శాంతికుమార్ చెరువు షెటర్ విరిగిన ప్రదేశాన్ని సందర్శించి ఐబీ డీఈ సుదర్శన్‌రావు, ఏఈ నిఖిల్‌కు సమాచారం అందించగా వారు సివిల్ సప్లయీ కార్పొరేషన్ చైర్మన్ పెద్ది సుదర్శన్‌రెడ్డి, కొంతమంది రైతులు కలిసి చెరువు వద్దకు వెళ్లి తూమును, పరిశీలించారు. వెంటనే విరిగి న షెటర్ రాడ్డు స్థానంలో కొత్త షెటర్ రాడ్డును బిగించి చెరువుకు ప్రమాదం జరగకుండా చూడాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.


తహసీల్దార్‌తో మాట్లాడుతున్న వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు నాడెం శాంతికుమార్

2.59లక్షల మంది మహిళలకు చీరల పంపిణీకి సన్నాహం

నర్సంపేట : బతుకమ్మ వేడుకల నాటికి 18ఏళ్లు నిండిన పేద మహిళలందరికీ రేషన్ షాపుల ద్వారా ఉచితంగా చీరల పంపిణీ ప్రభుత్వం చేపడున్నామని టీఆర్‌ఎస్ నేత సివిల్ సప్లయీస్ కార్పొరేషన్ చైర్మన్ పెద్ది సుదర్శన్‌రెడ్డి వెల్లడించారు. నర్సంపేటలోని ఆర్‌అండ్‌బీ అతిథి గృహంలో శనివారం ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లాలో 2.59లక్షల 703మంది మహిళలకు ఉచితంగా చీరల పంపిణీ చేయడానికి అన్ని ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. సెప్టెంబర్ 18 నుంచి 20 వరకు రేషన్ షాపుల ద్వారా పంపిణీ చేస్తామన్నారు. కార్యక్రమంలో టీఆర్ ఎస్ నాయకులు మునిగాల వెంకట్‌రెడ్డి, డాక్టర్ లెక్కల విద్యాసాగర్‌రెడ్డి, గోగుల రాణా ప్రతాప్‌రెడ్డి, కౌన్సిలర్లు నాయిని నర్సయ్య, పెండెం వెంకటేశ్వర్లు, మందుల శ్రీనివాస్, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

‘రాజ్యాధికారం కోసం బీసీలు ఉద్యమించాలి’

నర్సంపేట టౌన్ : రాజ్యాధికారం కోసం బీసీలు ఉద్యమించాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బైరి రవికృష్ణగౌడ్ పిలుపు నిచ్చారు. పట్టణంలోని ఆర్‌అండ్‌బీ అతిథి గృహంలో శనివారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీసీ కులాలకు సరైన బడ్జెట్ కేటాయించకపోవడం శోచనీయమన్నారు. ఇప్పటికైనా బీసీలలో ఉన్న అన్ని కులాలకు భవనాలు నిర్మించాలని, బడ్జెట్ కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్‌చార్జి వడ్లకొండ వేణుగోపాల్‌గౌడ్ మాట్లాడారు. సమావే శంలో బీసీ సంక్షేమం సంఘం నాయకులు డ్యాగల శ్రీనివాస్, బొమ్మగాని వినోద్, అశోక్, భద్రయ్య, రాజేష్, నగేష్, యాకయ్య, నర్సయ్య, బాలనర్సయ్య, రాజన్న పాల్గొన్నారు.

‘గ్రామీణ కీడాకారులను ప్రోత్సహించాలి’

నల్లబెల్లి: గ్రామీణ ప్రాంతాల్లోని క్రీడాకారులను ప్రభుత్వం ప్రోత్సహించాలని ఎంపీపీ భానోతు సారంగపాణి అన్నారు. శనివారం మండలంలోని రుద్రగూడెం కాకతీయ బ్రిలియంట్స్ స్టార్స్ ఆవరణలో పాఠశాల క్రీడా సమాఖ్య ఆధ్వర్యంలో నిర్వహించిన 63వ పాఠశాల క్రీడలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడా సమాఖ్యలకు నిధులు కేటాయించేలా ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తానన్నారు. అనంతరం నల్లబెల్లి, దుగ్గొండిలోని ప్రభుత్వ,ప్రైవేటు పాఠశాలల బాలబాలికలకు కబడ్డీ,వాలీబాల్,ఖో-ఖో క్రీడలను నిర్వహించారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ కమలాకర్‌రావు, ఎంపీటిసి సూరయ్య,ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

‘ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చాలి’

నర్సంపేట టౌన్ : ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని బీజేవైఎం రాష్ట్ర కార్యదర్శి జిల్లా ఇన్‌చార్జి సోమరాజనర్సింహులు డిమాండ్ చేశారు. పట్టణంలో శనివారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం డీఎస్సీని వెంటనే ప్రకటించాలన్నారు. సమావేశంలో బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు చిర్ర కిరణ్‌కుమార్, నరేష్, ప్రవీణ్, దివాకర్, అర్జున్ పాల్గొన్నారు.

'దోమల నివారణకు చర్యలు'

వర్ధన్నపేట: దోమల నివారణకు చర్యలు చేపడుతున్నామని అందుకు గ్రామస్థులు సహకరించాలని వర్ధన్నపేట సర్పంచ్ గాడిపెల్లి స్వరూప రాజేశ్వర్‌రావు కోరారు. శనివారం మండల కేంద్రంలో దోమల నివారణ కోసం ఫాగింగ్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ స్వరూప మాట్లాడుతూ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని, నీటి నిల్వలు లేకుండా చూడాలని కోరారు.

గణపతి బప్పా మోరియా



పర్వతగిరిలో శివపుత్ర యూత్ గణనాధుని వద్ద పూజలు నిర్వహిస్తున్న భక్తులు

పర్వతగిరి: మండలంలోని ఆయా గ్రామాల్లోని వాడవాడనా గణనాథులు కొలువుదీరారు. ఆయా గ్రామాల్లోని యువజన సంఘాల ఆధ్వర్యంలో శుక్రవారం వినాయకుడి ప్రతిమలను ప్రతిష్ఠించారు.

రాయపర్తి : మండలంలోని మైలారం గ్రామంలో భగత్ సింగ్ యూత్ అసోసియేషన్ ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన గణపతి ఉత్సవాల్లో పాలకుర్తి ఎమ్మెల్యే ఎర్రబెల్లి దయాకర్‌రావు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఆయా కులసంఘాలు, ప్రజాసంఘాలు, యూత్ అసోసియేషన్‌లు, కులమతాలకు అతీతంగా గణపతి విగ్రహాలను ప్రతిష్ఠించారు.



మైలారంలో గణపతికి పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే దయాకర్‌రావు



వర్ధన్నపేటలో కొలువు తీరిన బొజ్జ గణపయ్య

వర్ధన్నపేటలో..

వర్ధన్నపేట: మండలంలో విఘ్నాలు తొలగించే వినాయకుడి పూజల్లో పలువురు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. శుక్రవారం నుంచి తొమ్మిది రోజుల పాటు గణనాథుడు పూజలు అందుకోనున్నారు. వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భజనలు, భక్తి గీతాలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలు చేపట్టడంతో పాటు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించనున్నారు.

'ఎంఈవోపై చర్యలు తీసుకోవాలి'

ఉపాధ్యాయ సంఘాల డిమాండ్

పర్వతగిరి: మండల విద్యాశాఖాధికారి అజాముద్దీన్‌పై చర్యలు తీసుకోవాలని పలు ఉపాధ్యాయసంఘాలు టీపీయూఎస్, టీఎస్ యూటీఎస్, టీపీటీఎఫ్, డీటీఎఫ్, టీడీటీఎఫ్, టీసీపీఎస్ఈఏ, టీటీయూ, ఆర్‌యూపీపీ అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు డిమాండ్‌చేశారు. శనివారం మండలకేంద్రంలోని ఎమ్మార్సీ కార్యాలయ ఆవరణలో వారు విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఎమ్మార్సీ నిధులు దుర్వినియోగం చేయడమే గాకుండా, మధ్యాహ్నభోజనం నిధులు, సీసీహెచ్ నిధులు తన స్వంతానికి వాడుకున్నాడని ఆరోపించారు. విధులకు తరచూ గైర్హాజరయ్యే ఉపాధ్యాయుల నుంచి పారితోషికాన్ని తీసుకుంటున్నాడని అన్నారు. ఉపాధ్యాయుల శిక్షణలు, ఇతర మండలస్థాయి కార్యక్రమాల నిర్వహణ వ్యయాన్ని వారికి ఇవ్వకుండా దుర్వినియోగం చేస్తున్నాడని అన్నారు. తనకు నచ్చినవారికి వర్క్ అడ్జస్ట్‌మెంట్, డిప్యూటేషన్లను వేస్తూ, ఒక ఉపాధ్యాయసంఘానికి ఏజెంట్‌గా ఉన్నానని బహిరంగంగా ప్రకటిస్తున్నాడని మండిపడ్డారు. వెంటనే ఆయనను సస్పెండ్ చేసి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలోరాజు, రాజశేఖర్, శేషగిరి, దామోదర్, రత్నం, సోమయ్య, కామేశ్వర్, హరిలాల్, ప్రభ, శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

మైనర్‌ల ఆత్మహత్యాయత్నం

పర్వతగిరి: మైనర్ ప్రేమికులు ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన సంఘటన కల్లెడలో శుక్రవారం జరిగింది. స్థానికుల కథనం ప్రకారం మండలంలోని రావూరు గ్రామశివారు మోత్యాతండాకు చెందిన బాలిక(16) కల్లెడలోని కాలేజీలో ఇంటర్ ప్రథమ సంవత్సరం చదువుతోంది. గ్రామశివారుకు చెందిన బాలుడు(17) పదవతరగతి పూర్తిచేసి ఆటో నడుపుతున్నాడు. ఈక్రమంలో ఇద్దరూ గత కొంతకాలంగా ప్రేమించుకుంటున్నారు. ఇరువైపు తల్లిదండ్రులు పెళ్లికి ఒప్పుకుంటారో లేదోననే భయంతో కల్లెడలో పురుగులమందు తాగారు. గమనించిన స్థానికులు 108 వాహనానికి సమాచారం అందించడంతో ఎంజీఎం ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం ఇద్దరి పరిస్థితి నిలకడగా ఉందని సమాచారం.

ఆర్చరీ క్రీడాకారిణికి సన్మానం

పర్వతగిరి: అమెరికాలోని లాస్‌ఏంజిల్స్‌లో ఇటీవల నిర్వహించిన వరల్డ్ పోలీస్ ఆర్చరీ క్రీడల్లో రెండు బంగారుపతకాలు, ఒక రజత పతకం సాధించిన వేమునూరి శారదను మండలంలోని కల్లెడ గ్రామస్థులు శనివారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కల్లెడ సర్పంచ్ చిన్నపాక శ్రీనివాస్ మాట్లాడుతూ శారద అంతర్జాతీయస్థాయిలో పలు పతకాలు గెలుచుకుంటూ గ్రామకీర్తిని నలుదిశలా చాటుతోందన్నారు. ఇలాంటి మరెన్నో వేదికలపై పతకాలను సాధించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో విజయ్, చేరాలు, శ్రీనివాస్, సాయిలు, కృష్ణవేణి, సంపత్, సారంగపాణి తదితరులు పాల్గొన్నారు.

'గ్రామాలను అభివృద్ధి పరచడమే ధ్యేయం'

చెన్నారావుపేట: నర్సంపేట నియోజకవర్గంలోని గ్రామాలను అభివృద్ధి పరుచటమే ధ్యేయమని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు.శనివారం మండలంలోని బోజేర్వు గ్రామంలో నూతనంగా సీడీఎఫ్ నిధులు రూ.2లక్షలతో ఏర్పాటు చేసిన ఎల్‌ఈడీ వీధిలైట్లను ఆయన ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో తాగునీరు, సీసీ రోడ్ల సౌకర్యాన్ని కల్పించామన్నారు. ఇంకా సీసీ రోడ్లు లేని గ్రామాలకు రోడ్లను నిర్మిస్తామన్నారు. వివిధ పార్టీలకు చెందిన పలువురు నాయకులు ఎమ్మెల్యే మాధవరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. కార్యక్రమంలో ఎంపీపీ జక్క అశోక్, జడ్పీటీసీ రాంరెడ్డి, చైర్మన్ వెంకట్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



బోజేర్వులో మాధవరెడ్డి సమక్షంలో చేరుతున్న కార్యకర్తలు

కొనసాగుతున్న ఎంఆర్ వ్యాక్సినేషన్

రాయపర్తి : చిన్న పిల్లలకు వచ్చే వ్యాధులను అంతరించిపోయేందుకు వేస్తున్న ఎంఆర్ వ్యాక్సినేషన్ కొనసాగుతున్నది. శనివారం మండలంలోని తిర్మలాయపెల్లి శివారు తెట్టెకుంట తండాలో ప్రాథమిక పాఠశాల్లో విద్యార్థులకు వ్యాక్సిన్ వేశారు. ఈ సందర్భంగా హెచ్‌ఎం భీమాండ్ల సారయ్య పిల్లల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకునే ప్రభుత్వాలు టీకాలు వేస్తున్నాయన్నారు. చిన్న పిల్లల ఆరోగ్యంపై తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, ఆరోగ్య సిబ్బంది జయప్రద తదితరులు పాల్గొన్నారు.

టీఆర్‌ఎస్ పేదల ప్రభుత్వం

పాలకుర్తి ఎమెల్యే ఎర్రబెల్లి దయాకర్‌రావు

రాయపర్తి : టీఆర్‌ఎస్ పేదల ప్రభుత్వమని పాలకుర్తి ఎమెల్యే ఎర్రబెల్లి దయాకర్‌రావు స్పష్టం చేశారు. శనివారం మండలంలోని కొత్తూరు, ఊకల్ గ్రామాలకు చెందిన వెలిశోజు రఘుమోహన్ రోడ్డు ప్రమాదంలో మృతిచెందగా భార్య రాజేశ్వరి, బండపెల్లి కిరణ్ విద్యుత్ షాక్‌తో మృతిచెందగా భార్య లక్ష్మికి టీఆర్‌ఎస్ పార్టీ రూ. 2 లక్షల ఇన్సూరెన్స్ చెక్కులను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీని నమ్ముకుని పనిచేస్తున్న కార్యకర్తల కుటుంబాలను ఆదుకోవడంలో ప్రభుత్వం ముందుంటుందన్నారు. మండల నాయకులు, గ్రామస్థాయి కార్యకర్తలు ప్రభుత్వం చేస్తున్న పనితీరును ప్రజలకు వివరించి వారిలో చైతన్యం తేవాలని సూచించారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు జీనుగు అనిమిరెడ్డి, అభివృద్ధి అధ్యక్షుడు మునావత్ నర్సింహనాయక్, సర్పంచ్ ఉస్మాన్, ఏఎంసీ వైస్ చైర్మన్ నయీం, ప్రసాద్, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



ఇన్సురెన్స్ చెక్కులు అందిస్తున్న ఎమ్మెల్యే దయాకర్‌రావు

కాంగ్రెస్ నుంచి టీఆర్‌ఎస్‌లోకి....

మండలంలోని మొరిపిరాల గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నుంచి టిఆర్ ఎస్ పార్టీలోకి 15 మంది కార్యకర్తలు పాలకుర్తి ఎమ్మెల్యే దయాకర్ రావు సమక్షంలో పార్టీ కండువా కప్పుకుని టిఆర్‌ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో తాళ్లపెల్లి నర్సయ్య, సంతోష్‌గౌడ్, ఉప్పలయ్య, యాకయ్య, సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

'సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి'

నెక్కొండ: భవన నిర్మాణ కార్మికులకు వెల్ఫేర్ బోర్డు అందిస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని టీఆర్‌ఎస్‌కేవీ జిల్లా ఇన్‌చార్జి గోనె యువరాజ్ అన్నారు. శనివారం మండలంలో జరిగిన భవన నిర్మాణ కార్మికుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కార్మికుల కోసం ప్రభుత్వం ఏర్పాటు చేసిన వెల్ఫేర్ బోర్డు ద్వారా అనేక సంక్షేమ పథకాలను అందిస్తుందన్నారు. కార్మికుల కోసం భవిష్యత్తులో మరిన్ని సంక్షేమ పథకాలను అములు చేయుటకు సన్నాహాలు చేస్తుందని చెప్పారు. సమావేశంలో జిల్లా నాయకులు రాపాక వెంకటేశ్వర్లు, కర్పురపు యాకయ్య, లక్ష్మినారాయణ, రవి, చంద్రమౌళి, శ్రీను, తిరుపతి, రాజు పాల్గొన్నారు.

చెరువులను పరిశీలించిన డీసీపీ

ఖానాపురం: మండలంలోని బుధరావుపేట శివారు పెద్దాయ చెరువును శనివారం డీసీపీ ఇస్మాయిల్, ఏసీపీ మురళీధర్ సందర్శించారు. గణేష్ నిమజ్జనాలకు చెరువులను పరిశీలించారు. ఈ సందర్భంగా డీసీపీ ఇస్మాయిల్ మాట్లాడుతూ గణేష్‌నవరాత్రి ఉత్సవాలను ప్రశాంతంగా జరుపుకోవాలని, ఉత్సవ కమిటీ సభ్యులు నియమ, నిబంధనలు పాటించాలని సూచించారు. గణేష్‌నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా జిల్లాలో 1740 విగ్రహాలు ప్రతిష్టించారని అన్నారు. ఉత్సవాలు శాంతియుతంగా జరిగే విదంగా అందరూ సహకరించాలని సూచించారు. కార్యక్రమంలో సీఐ కిషన్, ఎస్సై గురుస్వామి తదితరులు ఉన్నారు.

అరుదైన క్షేత్రం.. పంచలింగాల ఆలయం

■ ఆత్మకూరు

కాకతీయ రాజులు నిత్యం ఆత్మకూరులోని పంచలింగాల శివాలయంలో రాజ్యం సుభిక్షంగా ఉండాలని పూజలు చేసి.. ధర్మపాలన సాగించేవారని పూర్వీకులు అంటున్నారు. అయితే దేశంలోనే రెండో అరుదైన పంచలింగాల శివాలయంగా గుర్తింపు పొందింది. ఎటు చూపినా శివలింగ అకృతిలో ఆగమశాస్త్ర ప్రకారం అప్పటి వేదపండితులు నిర్మించారని చరిత్రకారులు పేర్కొంటున్నారు. రాతితో అద్భుతంగా 20గుంటల స్థలంలో ఈ ఆలయాన్ని నిర్మించడం విశేషం. ఇక్కడ కొలువైన పార్వతీ పరమేశ్వర్లకు పూజలు చేస్తే సం తానం కలుగుతోందని, కన్నెపిల్లలు పూజిస్తే పెళ్లి జరుగుతుందని భక్తుల విశ్వాసం. 1988లో త్రిదండి చిన్న జీయర్ స్వామి ఆత్మకూరులోని పంచలింగాల శివాలయాన్ని సందర్శించారు. ఈ దేవాలయాన్ని పునరుద్ధరణ చేసిన అనంతరం దూపదీప నైవేద్యాలతో విరాజిల్లుతుందో అప్పుడే ఆత్మకూరు గ్రామప్రజలు ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో తులతూగుతారని గ్రామస్థులకు ఆయన చెప్పారు. అప్పటి నుంచి గ్రామస్థులు పురావాస్తు శాఖ అధికారులకు, పాలకులకు, ఎమ్మెల్యేలకు, మంత్రులకు పంచలింగాల శివాలయానికి నిధులు కేటాయించాలని పలు మార్లు వినతిపత్రాలు ఇచ్చినా బుట్ట దాఖలాయ్యాయి. దేవాలయం చుట్టూ ఉన్న స్థలం కూడా అందినకాడికి కబ్జా చేసుకున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.




ఆత్మకూరులో శిథిలమవుతున్న శివాలయం, శివలింగానికి పూజలు చేస్తున్న పూజారి

భిన్న ఆకృతిలో శివాలయం..

అరుదైన శివలింగ ఆకృతిలో నిర్మించిన పంచలింగాల శివాలయాలు దేశంలో రెండే ఉన్నాయి. అందులో ఒకటి ఆత్మకూరులో ఉండడం విశేషం. కాకతీయుల కాలంలో నిర్మిచిన పంచలింగాల శివాలయం, మరొకటి దక్షిణ భారతదేశంలో ఉందని త్రిదండి చిన్నజీయర్ స్వామి ఆలయాన్ని సందర్శించిన సమయంలో వెల్లడించారు. ఆలయ నిర్మాణం వెనుక ఘనచరిత్ర కలిగి ఉందన్నారు. కాకతీయ సామంతరాజులు ఇక్కడ విశేష పూజలు నిర్వహించి రాజ్యపాలన చేసేవారని పూర్వీకులు పేర్కొంటున్నారు. అప్పటి నుంచి అదే ఆనవాయితీగా దేశాయ్‌లు కూడా 90గ్రామాలను ఆత్మకూరును కేంద్రంగా చేసుకొని నిత్యం పంచలింగాలకు పూజలు చేసిన అనంతరం రాజ్యపాలన చేసినట్టు చెబుతున్నారు. ఈ శివానుగ్రహం వలనే దేశాయ్‌లు రజాకార్లను 90గ్రామాల్లో అడుగుపెట్టకుండా తరిమికొట్టి ప్రజలకు అండగా నిలిచారని వృద్ధులు తెలిపారు. పాడిపంటలు, పచ్చని పంట పొలాలతో ఈ ప్రాంతమంతా విరాజిల్లేదని, ఎప్పుడైతే శివాలయం శిథిలమవుతుందో అప్పటి నుంచి ఆత్మకూరు మండల ప్రజలకు ఇబ్బందులు మొదలయ్యాయని గ్రామస్థులు అంటున్నారు.

శివలింగానికి పూజలు..

శివపార్వతులుఉన్నప్పటికీ ఒక్క శివలింగానికి మాత్రమే పూజలు నిర్వహిస్తున్నారు. నాలుగు శివలింగాల గర్భగుడుల్లో శిథిలం కావడం మూలంగానే పూజలు చేయడం లేదని పూజారులు నాగేశ్వర్‌శర్మ, సంతోష్‌శర్మ తెలిపారు. అవికూడా ఎప్పుడు కూలుతాయోనని భయపడుతున్నామన్నారు. ఆ నీరునిల్వ ఉండడంతో ఫ్లోరింగ్‌కుంగి స్తంభాలు విరిగిపోతున్నాయన్నారు.

కాలగర్భంలో కాకతీయుల శిలా సంపద..

వేయి సంవత్సరాల పూర్వమే ఎంతో అందంగా బండరాళ్లను చెక్కి శివలింగాకృతిలో ఏర్పాటు చేసిన శివాలయం మీద చెట్లు పెరగుతున్నాయి. దీంతో పగుళ్లు ఏర్పడి శిథిలావస్థకు లచేరుకొంటోంది. ఈక్రమంలో కాకతీయల కాలం నుఆటి శిలా సంపద ధ్వంసమవుతోంది.

పురావస్తుశాఖ అధికారుల నిర్లక్ష్యం..

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పురావస్తు శాఖ ద్వారా కాకతీయుల కాలంలో నిర్మించిన శిలా సంపద దేవాలయాలను కాపాడుకునేందుకు ఏర్పాటు చేశారు. శిలా సంపద దెబ్బతింటున్నా పురావస్తు శాఖగానీ, ప్రజా ప్రతినిధులుగానీ దృష్టి సారించడంలేదనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

రూ.2కోట్ల నిధులు కేటాయిస్తే..

అరుదైన పంచలింగాల శివాలయం పునర్ నిర్మాణానికి రూ.2కోట్ల నిధులు కేటాయిస్తే పూర్తి అవుతుందని పురావస్తు శాఖ అధికారులు అంచనా వేశారు. కానీ ఆచరణలో కార్యరూపం దాల్చక పోవడంతో శిథిలమవుతున్న శివాలయం కాపాడుకునేందుకు వెంటనే ప్రభుత్వం రూ.2కోట్లు కేటాయించాలని ప్రజలు కోరుతున్నారు.

మా పూర్వీకుల నుంచి పూజలు..

బయ్యు మాలగాం, ఆత్మకూరు

మా పూర్వీకుల నుంచి పూజలు చేస్తున్నాం. శివప్వారతుల అనుగ్రహం వలన మా కుటుంబం ఎంతో సంతోషంగా ఉంది. దేవాలయం శిథిలమవుతున్న గ్రామస్తులు పట్టించుకోకపోవడంతో పూజలు తగ్గాయి. కొద్ది రోజులు ఆలయంలో పూజలు జరుగకపోవడంతో గ్రామంలో వర్షా లేక పంటలు పోయాయి. కాగా, విశేషపూజలు నిర్వహించిన వెంటనే భారీ వర్షాలు పడేవి.

నిధులు కేటాయించాలి..

ముత్యాల సమ్మయ్యగౌడ్, స్థానికుడు

కాకతీయుల కళాసంపదను ప్రభుత్వం కాపాడాలి. దేవాలయం శిథిలమై పంచలింగాలకు పూజలు చేయడం మానివేసినప్పటి నుంచి గ్రామ అభివృద్ధికి నోచుకోవడం లేదన్నారు. ఆత్మకూరు గ్రామ అభివృద్ధి కోసం నేతలు చొరవ చూపాలి.



తీజ్ వేడుకల్లో పాల్గొన్న పెద్ది సుదర్శన్‌రెడ్డి

విద్యార్థులు భాగస్వాములు కావాలి

◆ రాష్ట్ర సివిల్ సప్లయీస్ చైర్మన్ పెద్ది సుదర్శన్‌రెడ్డి

ఖానాపురం : బంగారు తెలంగాణలో విద్యార్థులు భాగస్వాములు కావాలని సివిల్ సప్లయిస్ చైర్మన్ పెద్ది సుదర్శన్‌రెడ్డి పిలుపునిచ్చారు. ఐనపల్లిలోని రుద్రమాదేవి మహిళా డిగ్రీ కళాశాలలో శనివారం ఏర్పాటు చేసిన తీజ్ వేడుకల్లో, మదర్‌థెరిస్సా జయంతి వేడుకల్లో, వినాయకచవితి వేడుల్లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. వదర్‌థెరిస్సా చిత్ర పుటానికి పూలమాలలు వేసి నివాలర్పించారు. అనంతరం విద్యార్థులతో కలిసి తీజ్ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజన సంక్షేమం కోసం తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. పట్టుదల, కార్యదీక్షతో విద్యార్థులు చదివి ఉన్నత స్థానాలకు చేరుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో భానోతు సంగూలాల్, సేయింట్‌మేరీస్ విద్యా సంస్థల చైర్మన్ కంభంపాటి ప్రతాప్, ప్రిన్సిపాల్ కృష్ణారెడ్డి, సర్పంచ్ సుభాన్‌బీ, టీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు వేములపల్లి ప్రకాశ్‌రావు, బత్తిని శ్రీనివాస్‌గౌడ్, కుంచారపు వెంకట్‌రెడ్డి, రామసహాయం ఉపేందర్‌రెడ్డి, వేల్పుల లింగయ్య పాల్గొన్నారు.

మద్యం సేవించి నృత్యాలు చేయొద్దు : సీఐ

ఆత్మకూరు : భక్తిశ్రద్ధలతో నవరాత్రులు భక్తులచే పూజలు అందుకొనే గణనాథుల ముందు యువత మద్యం సేవించి నృత్యాలు చేస్తేకఠిన చర్యలు తీసుకుంటామని సీ.ఐ.శ్రీనివాస్ అన్నారు. శనివారం ఆత్మకూరు పోలీసుస్టేషన్ పరిధిలోని గ్రామాల్లో వినాయక మండలపాలను ఏర్పాటు చేసిన యువజన సంఘాలు, భజనమండలి సంఘాలతో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు.సదస్సులో 192వినాయక మండపాలను ఏర్పాటు చేసిన సంఘాల సభ్యులు, యువజన సంఘాలు, ఎస్సైలు విఠల్, రవీందర్, రాజ్యలక్ష్మి, వెంకటప్పయ్యపాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి యూనిట్ కార్యాలయంలో ఘనంగా గణపతి ప్రతిష్ఠాపన

మడికొండ (వరంగల్ అర్బన్) : కాజీపేట మండల పరిధిలోని మడికొండలో గల ఆంధ్రజ్యోతి యూనిట్ కార్యాలయంలో శుక్రవారం సాయంత్రం గణపతి ప్రతిష్ఠాపన ఘనంగా జరిగింది. యూనిట్ ఆవరణలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన మండపంలో 10 అడుగుల మట్టి వినాయకుడిని సంప్రదాయ బద్ధంగా ప్రతిష్ఠించారు. పూజారి రాంబాబు వేదమంత్రాల నడుమ బ్రాంచి మేనేజర్ వి.రఘుపతిరావు-అమరావతి దంపతులు, ఎడిషన్ ఇన్‌చార్జి ఎస్.శంకర్‌రావు-వాణి దంపతులు స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం తీర్థ ప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రొడక్షన్ ఇన్‌చార్జి బైరి అజయ్‌కుమార్, స్టోర్స్ ఇంచార్జి గుండెబోయిన రవి, వివిధ విభాగాల సిబ్బంది పాల్గొన్నారు. ఆంధ్రజ్యోతి యూనిట్ కార్యాలయంలో సిబ్బంది సహకారంతో గత పదేళ్లుగా క్రమం తప్పకుండా గణపతి నవరాత్రి ఉత్సవాలు నిర్వహిస్తున్నట్టు బ్రాంచి మేనేజర్ రఘుపతిరావు తెలిపారు. నవరాత్రుల్లో ప్రతిరోజూ ఉదయం, సాయంత్రం పూజలు చేస్తూ గణపతిని కొలుస్తామని చెప్పారు.



ఆంధ్రజ్యోతి యూనిట్ కార్యాలయంలో గణపతి ప్రతిష్ఠాపనలో పాల్గొన్న సిబ్బంది

లైన్‌మెన్‌పై ఎస్సీ కాలనీవాసుల ఆగ్రహం



సబ్‌స్టేషన్ ఎదుట ధర్నా చేస్తున్న ఎస్సీ కాలనీవాసులు

శాయంపేట : మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలో విద్యుత్ సరఫరా కోసం ఆ కాలనీవాసులు లైన్‌మెన్ సంతోష్‌పై శనివారం ఆగ్ర హం వ్యక్తం చేశారు. గత 15రోజుల క్రితం ట్రాన్స్‌ఫార్మర్ కాలిపోవడంతో విద్యుత్ సరఫరా నిలిచిపోయిందని, లైన్‌మెన్ దృష్టికి తీసుకెళ్లిన పట్టించుకోవడంలేదని వారు వాపోయారు. గ్రామపంచాయతీ కార్యాలయంలో ఎన్పీడీసీఎల్ అధికారులు విద్యుత్ బిల్లులు వసూల్ చేస్తున్న క్రమంలో కాలనీవాసులు అక్కడికి చేరుకుని లైన్‌మెన్‌ను నిలదీశారు. దీంతో ఏఈ జోక్యం చేసుకుని ట్రాన్స్‌ఫార్మర్‌ను మరమ్మత్తులకు పంపించి సమస్యను పేర్కొన్నారు.

సబ్‌స్టేషన్ ముందు ధర్నా..

విద్యుత్ సరఫరా పునరుద్ధరించాలని కోరుతూ శనివారం రాత్రి ఎస్సీ కాలనీవాసులు శాయంపేట సబ్‌స్టేషన్ ఎదుట ధర్నాకు దిగారు. గత 15 రోజులుగా ట్రాన్స్ ఫార్మర్ కాలిపోయిన అధికారులు పట్టించుకోవడంలేదని, రాత్రివేళల్లో ఇబ్బందులు పడుతున్నామని వాపోయారు. మారపెల్లి లింగం తేలుకాటుకు గురి అయ్యాడన్నారు. కాలిపోయిన ట్రాన్స్‌ఫార్మర్‌లను మరమ్మతులు చేయించి, సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కాగా, కాలనీవాసుల ఆందోళనతో సబ్ స్టేషన్‌లో విద్యుత్ సరఫరాను నిలిపివేశారు.

కాళేశ్వరం ప్రాజెక్టు కట్టాల్సిందే..

ప్రజాభిప్రాయ సేకరణలో భిన్నవర్గాల మద్దతు

తెలంగాణకే వరప్రదాయిని : సీఈ వెంకటేశ్వర్లు

చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుంది : మంథని ఎమ్మెల్యే మధు

డీపీఆర్‌ను తక్షణమే ప్రజల ముందుంచాలి : మాజీ మంత్రి శ్రీధర్‌బాబు

జిల్లాకు ప్రయోజనం శూన్యం : టీడీపీ జిల్లా అధ్యక్షుడు సత్యనారాయణరావు



ప్రజాభిప్రాయ సేకరణలో మాట్లాడుతున్న కలెక్టర్ మురళి

భూపాలపల్లి, ఆంధ్రజ్యోతి : 'కాళేశ్వరం ప్రాజెక్టు తెలంగాణ వరప్రదాయిని... ప్రాజెక్టు పూర్తయితే సాగు, తాగునీటితో పాటు కులవృత్తులకు జీవం పోసినట్లు అవుతుంది... ఎలాంటి పర్యావరణ నష్టం లేని కాళేశ్వరం ప్రాజెక్టును తక్షణమే పూర్తిచేయాలి...' అని ప్రజలు, ప్రజాప్రతినిధులు తమ ఆమోదం తెలిపారు. భూపాలపల్లి పట్టణంలోని ఏఎస్సార్ గార్డెన్‌లో శనివారం కాలుష్యనియంత్రణ మండలి, తెలంగాణ నీటిపారుదల శాఖ సంయుక్తంగా నిర్వహించిన ప్రజాభిప్రాయ సేకరణలో జిల్లాలోని పలు ప్రాంతాల నుంచి పెద్దఎత్తున రైతులు, ప్రజా సంఘాలు, వివిధ పార్టీల కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా కాళేశ్వరం ప్రాజెక్టును చీఫ్ ఇంజనీర్ వెంకటేశ్వర్లు పరిచయం చేశారు. ప్రాణహిత, చేవెళ్ల ప్రాజెక్టును రీడిజైన్ చేసి మహదేవపూర్ మండలం కాళేశ్వరం వద్ద కొత్త ప్రాజెక్టు నిర్మాణం చేపట్టడం జరుగుతుందన్నారు. మేడిగడ్డ వద్ద బ్యారేజీ నిర్మించడంతో వృథాగా పోతున్న ప్రాణహిత, గోదావరి నీటిని ఒడిసిపట్టి ఎగువ ప్రాంతాలకు ఎత్తిపోసేందుకు ఈ ప్రాజెక్టు ఉపయోగపడుతుందన్నారు.

కన్నెపల్లి వద్ద 11 మోటార్లను ఉపయోగించే పంపుహౌస్‌తో పాటు అన్నారం, సుందిళ్ల వద్ద మరో రెండు పంపుహౌస్‌లను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. కన్నెపల్లి పంపుహౌస్ నుంచి రోజుకు 2 టీఎంసీల చొప్పున 90 రోజుల పాటు 180 టీఎంసీల నీటిని ఎగువ ప్రాంతాలకు ఎత్తిపోయనున్నట్లు తెలిపారు. దీని ద్వారా ఎల్లంపల్లి మిడ్ మానేరు, ఎస్సారెస్పీలకు నీటిని అందిస్తామని చెప్పారు. దీంతో 18లక్షల ఎకరాలకు కొత్తగా సాగునీరు అందించనుండగా, మరో 18లక్షల ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ జరుగుతుందన్నారు. పర్యావరణానికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా కాళేశ్వరం పాజ్రెక్టును రీడిజైన్ చేయడం జరిగిందని సీఈ వివరించారు. పర్యావరణ కన్సల్టెన్సీ అధికారి రామకృష్ణ మాట్లాడుతూ మేడిగడ్డప్రాజెక్టు ద్వారా పర్యావరణానికి ఎలాంటి ముప్పు లేదని స్పష్టం చేశారు. వర్షాలు, జంతువులు, నేల, మట్టి తదితర వాటికి పరిమితమని తెలిపారు. ఈప్రాజెక్టు వల్ల చుట్టూ 10కి.మీ పరిధిలో నీటి నిల్వలుఉంటాయని రామకృష్ణ స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో మంథని ఎమ్మెల్యే పుట్ట మధు మాట్లాడుతూ కాళేశ్వరం ప్రాజెక్టు చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందని అన్నారు. ఒకప్పుడు కాటారం, మహదేవపూర్, ముత్తారం లాంటి ప్రాంతాలు అడవికే పరిమితమయ్యేవని, కాళేశ్వరం ప్రాజెక్టు వల్ల ప్రపంచ స్థాయిలో ఈ ప్రాంతంపై చర్చ సాగుతుందన్నారు. గోదావరి జలాలు ఉపయోగించి రెండు పంటలు పండించుకునే అవకాశంఉందన్నారు. కాళేశ్వరం ద్వారా ఎలాంటి పర్యావరణ ఇబ్బందులు లేవని, పశ్చిమ తూర్పు గోదావరిలాగా కాళేశ్వరం ప్రాంతం అభివృద్ధి బాట పడుతుందని పేర్కొన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎవరూ ఊహించని విధంగా ఈ ప్రాజెక్టు ద్వారా అభివృద్ధి చెందుతుందన్నారు.

కాంగ్రెస్ నేత, మాజీ మంత్రి శ్రీధర్‌బాబు మాట్లాడుతూ కాళేశ్వరం ప్రాజెక్టు రిపోర్టు మొత్తం ప్రజలముందు ఉంచాలని డిమాండ్ చేశారు. ఐదు రోజుల్లోనే కాళేశ్వరం ప్రాజెక్టుకు సంబంధించి 17 ప్రదేశాల్లో ప్రజాభిప్రాయం సేకరించడం హేయమైన చర్య అన్నారు. తక్షణమే ప్రజాభిప్రాయ సేకరణను వాయిదా వేయాలని శ్రీధర్‌బాబు డిమాండ్ చేశారు. భూసేకరణను రెవెన్యూ యంత్రాంగం చేపట్టాల్సి ఉండగా, కాంట్రాక్టర్లు, ఇంజనీరింగ్ అధికారులు రైతుల వద్దకు చేరుకుని సెటిల్‌మెంట్ చేసి, ఒత్తిళ్లు తీసుకువచ్చి రిజిస్ట్రేషన్ చేసుకోవడం ఏమిటని ప్రశ్నించారు. ములుగు రిజిస్ట్రేషన్ అధికారిని ఇంట్లో కూర్చోబెట్టుకుని కాంట్రాక్టర్లు, ఇరిగేషన్ అధికారులు భూములను బలవంతంగా రిజిస్ట్రేషన్ చేయించారని ఆరోపించారు. 2013 భూసేకరణ చట్టం ప్రకారం రైతులకు నష్టపరిహారం చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు.

కాంగ్రెస్ నేత, మాజీ చీఫ్ విప్ గండ్ర వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ కాళేశ్వరం ప్రాజెక్టులో భూమి కోల్పోతున్న రైతులకు 2013 భూసేకరణ చట్టం ప్రకారం పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. డీపీఆర్ లేకుండా ప్రాజెక్టు ప్రారంభించడం దారుణమని, ప్రాజెక్టుకు ఎంత ఖర్చు అవుతుందని, ఎన్ని ఎకరాల భూములు పోతున్నాయో తెలియని పరిస్థితి నెలకొందన్నారు. కాకతీయుల కాలంలో నిర్మించిన రామప్ప, లక్నవరం, గణపసముద్రం లాంటి సరస్సులకు కాళేశ్వరం నీటిని మళ్లించకుండా వేరే ప్రాంతాలకు తరలించడాన్ని తాము వ్యతిరేకిస్తున్నామని అన్నారు.

టీఆర్ఎస్ ఉమ్మడిజిల్లా అధ్యక్షుడు టి.రవీందర్‌రావు మాట్లాడుతూపర్యావరణానికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం జరుగుతుందన్నారు. గోదావరి జలాలతో తెలంగాణను సస్యశ్యామలం చేసేందుకు ముఖ్యమంత్రి కృషిచేస్తుంటే ప్రతిపక్షాలు అడ్డుకోవడం సబబుకాదన్నారు. గత 60 ఏళ్ల కాలంలో ఒక్క ప్రాజెక్టు పూర్తిచేయని వాళ్లు కాళేశ్వరం ప్రాజెక్టును అడ్డుకునేందుకు ప్రయత్నించడం సిగ్గుచేటన్నారు.

టీడీపీ నేత, మాజీ ఎమ్మెల్యే సీతక్క మాట్లాడుతూ కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని రైతాంగానికి ఎలాంటి ప్రయోజనం కలుగుతుందో... ఎన్ని ఎకరాలకు సాగునీరు అందుతుందో స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. స్థానికులకు నీరు అందించకుండా బయటి ప్రాంతాలకు నీరు అందించడాన్ని తాము వ్యతిరేకిస్తున్నామన్నారు.

టీడీపీ జిల్లా అధ్యక్షుడు గండ్ర సత్యనారాయణరావు మాట్లాడుతూ కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా జిల్లాలోని అన్ని ప్రాంతాలకు సాగునీరు అందించే విధంగా డీపీఆర్‌లో పేర్కొనాలని, అప్పుడే ప్రాజెక్టు పనులు మొదలు పెట్టాలని డిమాండ్ చేశారు. జిల్లాలో నిర్మిస్తున్న ప్రాజెక్టు వల్ల ఈ ప్రాంత ప్రజలకు ఏమాత్రం ప్రయోజనం లేదన్నారు. జిల్లాలోని గణసముద్రంలోకి కాళేశ్వరం నీళ్లు ఎందుకు మళ్లించడం లేదని ప్రశ్నించారు.

బీజేపీ జిల్లా అధ్యక్షుడు వెన్నంపల్లి పాపయ్య మాట్లాడుతూ జిల్లాకు సంబంధించిన పెద్ద చెరువులు, ప్రాజెక్టుల్లోకి కాళేశ్వరం నీరు మళ్లించకుండా ఇతర ప్రాంతాలకు ఎలా తరలిస్తారని ప్రశ్నించారు.



ప్రజాభిప్రాయ సేకరణలో పాల్గొన్న ప్రజలు, ప్రజాప్రతినిధులు

ప్రజాభిప్రాయ సేకరణలో ఉద్రిక్తత

టీఆర్ఎస్ వర్సెస్ కాంగ్రెస్

హోరెత్తిన పరస్పర వ్యతిరేక నినాదాలు

భూపాలపల్లి, ఆంధ్రజ్యోతి : కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంతో పర్యావరణ ప్రభావంపై ప్రజాభిప్రాయ సేకరణకు చేపట్టిన సమావేశం రసాభాసగా మారింది. భూపాలపల్లిలోని ఏఎస్సార్ గార్డెన్‌లో శనివారం జరిగిన ఈ సమావేశం రాజకీయ పార్టీల పరస్పర విమర్శలు, దూషణలతో రసాభాసగా మారింది. కార్యకర్తల నినాదాలు, ప్రతినినాదాలతో సభా ప్రాంగణం ఉద్రిక్తంగా మారింది. మాజీ మంత్రి శ్రీధర్‌బాబు వేదికపై మాట్లాడుతూ ప్రజాభిప్రాయ సేకరణ వాయిదా వేయాలని కోరడంతో టీఆర్ఎస్, కాంగ్రెస్ కార్యకర్తల మధ్య కేకలు, ఆరోపణలతో హోరెత్తింది. ఉమ్మడి టీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తక్కళ్లపల్లి రవీందర్‌రావు మాట్లాడుతూ గత కాంగ్రెస్, టీడీపీ ప్రభుత్వాలపై దుమ్మెత్తిపోశారు. 60 ఏళ్ల పాలనలో ఒక్క ప్రాజెక్టు కూడా సాధించలేదంటూ మాట్లాడటంతో కాంగ్రెస్, టీడీపీ నాయకులు శ్రీధర్‌బాబు, గండ్ర వెంకటరమణారెడ్డి, చల్లా నారాయణరెడ్డి, గండ్ర సత్యనారాయణరావు, సీతక్క అభ్యంతరాలు తెలిపారు. కలెక్టర్ జోక్యం చేసుకోవాలని, రాజకీయాలు మాట్లాడవద్దంటూ నిరసన వ్యక్తం చేశారు. కాంగ్రెస్, టీడీపీ కార్యకర్తలు రవీందర్‌రావు ప్రసంగానికి అడ్డు తగులుతూ నినాదాలు చేశారు. దీంతో పది నిమిషాల పాటు సభలో ఉద్రిక్త వాతావరణం నెలకొంది.

ఓ వైపు ప్రసంగాలు సాగుతుండగానే మరోవైపు తనకు మాట్లాడే అవకాశం ఇవ్వాలంటూ వైసీపీ జిల్లా అధ్యక్షుడు అప్పం కిషన్ నేలపై కూర్చుని నిరసన వ్యక్తం చేశారు. ఒక దశలో స్టేజిపైకి దూసుకువచ్చేందుకు ప్రయత్నించగా పోలీసులు పక్కకు తప్పించారు. మరోవైపు మహాముత్తారం జడ్పీటీసీ రాజిరెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ నాయకులపై దుమ్మెత్తి పోయగా స్టేజిపై నుంచి పోలీసులు బలవంతంగా లాక్కెళ్లారు. దీంతో కాంగ్రెస్, టీఆర్ఎస్ మధ్య పరస్పర నినాదాలు, ఆరోపణలతో హోరెత్తింది. ప్రజాభిప్రాయ సేకరణ పార్టీల దూషణల పర్వంతో రసాభాసగా మారడంతో తమ గోడు వినిపించేందుకు వచ్చిన రైతులకు అవకాశం రాక తీవ్ర నిరాశ చెందారు. 2.45 గంటలకు సమావేశం ముగించినట్లు కలెక్టర్ ప్రకటించడంతో పలువురు రైతులు కలెక్టర్‌ను చుట్టుముట్టి తమ నిరసన వ్యక్తం చేశారు.



శ్రీధర్‌బాబు ప్రసంగంలో నిరసన తెలుపుతున్న టీఆర్ఎస్ కార్యకర్తలు

నర్సంపేటను జిల్లా కేంద్రంగా ప్రకటించాలి

నర్సంపేట దిగ్బంధనంలో టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి రేవూరి

నర్సంపేట(వరంగల్ రూరల్ జిల్లా) : వరంగల్ రూరల్ జిల్లాలోనే అత్యధికంగా ఆరు మండలాలతో కూడిన నియోజకవర్గమైన నర్సంపేటను కేంద్రంగా వరంగల్ రూరల్ జిల్లాను ఏర్పాటు చేయాలని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి రేవూరి ప్రకాశ్‌రెడ్డి డిమాండ్ చేశారు. నర్సంపేటను జిల్లా కేంద్రంగా ప్రకటించాలని డిమాండ్ చేస్తూ నర్సంపేట పట్టణంలోని ఆరుచోట్ల రోడ్ల దిగ్బంధన కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు ఆరు బృందాలుగా ఏర్పడి ఆరు చోట్ల ప్రధాన రోడ్లపై ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా నర్సంపేట-ఖానాపురం రహదారిలో రోడ్డు దిగ్బంధన కార్యక్రమంలో పాల్గొన్న రేవూరి ప్రకాశ్‌రెడ్డి మాట్లాడుతూ నర్సంపేట పట్టణానికి ఆరు ప్రధాన రహదారులు ఉన్నప్పటికి నర్సంపేట నియోజకవర్గంలోని ఆరు మండలాలతో పాటు మహబూబాబాద్ జిల్లాలోని కొత్తగూడ, గూడూరు గంగారం కలుపుకొని నర్సంపేటను జిల్లా కేంద్రంగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. కేసీఆర్ పాలనలో కొత్తజిల్లాలు ఏర్పడి సంవత్సరం గడిచిపోతున్నా జిల్లాలో కొత్త ఉద్యోగాలు, డబుల్ బెడ్‌రూమ్‌లు, దళిత గిరిజనులకు మూడెకరాల భూపంపిణీ, జరగలేదన్నారు. రాష్ట్రంలో తుగ్లక్ పాలన కొనసాగుతుందని రేవూరి ప్రకాశ్‌రెడ్డి ధ్వజమెత్తారు. వరంగల్ రూరల్ జిల్లాను ఏర్పాటుచేస్తే నర్సంపేట కేంద్రంగా ఏర్పాటు చేస్తానని పేర్కొన్న టీఆర్ఎస్ నేత పెద్ది సుదర్శన్‌రెడ్డి జిల్లా కేంద్రం అంశంపై స్పష్టమైన వైఖరిని వెల్లడించాలని డిమాండ్ చేశారు. నర్సంపేటను కేంద్రంగా జిల్లా కేంద్రాన్ని ఏర్పాటు చేయడానికి ముఖ్యమంత్రి కేసీఆర్‌పై పెద్ది ఒత్తిడి తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎర్ర యాకుబ్‌రెడ్డి, అజ్మీర శ్రీనివాస్, పట్టణ పార్టీ అధ్యక్షుడు వేములబొందయ్యగౌడ్, నల్లబెల్లి మండల పార్టీ అధ్యక్షుడు మామిండ్లమోహన్‌రెడ్డితో పాటు ఆరు మండలాల తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



నర్సంపేట-ఖానాపురం రహదారిలో ధర్నాలో పాల్గొన్న రేవూరి ప్రకాశ్‌రెడ్డి, నేతలు

బొగతను సందర్శించిన ఎమ్మెల్యే రాజయ్య

వాజేడు(జయశంకర్ జిల్లా) : తెలంగాణ నయాగార అయిన వాజేడు మండలం చీకుపల్లి అటవీ ప్రాంతంలోని బొగత జలపాతాన్ని శుక్రవారం స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య కుటుంబ సభ్యులతో కలిసి సందర్శించారు. జలపాతానికి సంబంధించినవిశేషాలను స్థానిక అటవీ అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడారు. సమైక్య రాష్ట్రంలో మరుగున పడినటువంటి బొగత జలపాతాన్ని ప్రత్యేక రాష్ట్రంలో ప్రభుత్వం ఎంతగానో అభివృద్ధి చేస్తుందన్నారు.



జలపాతం వద్ద స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే రాజయ్య

డీసీసీబీని భ్రష్టు పట్టించిన జంగా

● ఎర్రబెల్లిని విమర్శించే అర్హత ఆయనకు లేదు ● టీఆర్ఎస్ ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు రవీందర్‌రావు

హన్మకొండ టౌన్ : జిల్లా సహకార కేంద్ర బ్యాంకును జంగా రాఘవరెడ్డి భ్రష్టు పట్టించి రైతుల సొమ్ము దండుకున్నాడని టీఆర్ఎస్ ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు తక్కళ్లపల్లి రవీందర్‌రావు ధ్వజమెత్తారు. హన్మకొండలోని టీఆర్ఎస్ జిల్లా కార్యాలయంలో శనివారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వంద ఏళ్ల చరిత్ర కలిగిన డీసీసీబీని జంగా రాఘవరెడ్డి భ్రష్టు పట్టించారన్నారు. ఆయనపై చేపట్టిన విచారణలో రూ. 7కోట్ల మేర కాజేసినట్లు బహిర్గతమైన విషయం తెలిసిందేనన్నారు.బినామీ పేర్లతో బ్యాంకు సొమ్ము దోచుకున్న దొంగ రాఘవరెడ్డి అని ఆయన ఆరోపించారు. జంగాకు ఓటమి ఎరుగని ఎర్రబెల్లి దయాకర్‌రావును విమర్శించే అర్హత, స్థాయి లేదని దుయ్యబట్టారు. కోర్టును తప్పుదోవ పట్టించి స్టేలు తెచ్చుకుని కొనసాగుతూ నీతులు పలకడం సిగ్గు చేటని విమర్శించారు. పాలకుర్తిలో మాట్లాడే దమ్ము లేక డీసీసీబీలో కూర్చుని ఎర్రబెల్లిపై విమర్శలు చేసినంత మాత్రాన పెద్ద నాయకుడివి కాలేవని



సమావేశంలో మాట్లాడుతున్న టీఆర్ఎస్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు టి.రవీందర్‌రావు

రవీందర్‌రావు మండిపడ్డాడు. ఎర్రబెల్లిని రాజీనామా చెయ్యి అనే ముందు నీ స్థాయి ఏమిటో గుర్తుచేసుకోవాలని ప్రశ్నించారు. అవినీతి పరుడైన జంగాకు డీసీసీబీ చైర్మన్‌గా కొనసాగే అర్హత లేదని పేర్కొన్నారు.

జడ్పీ మాజీ చైర్మన్ సాంబారి సమ్మారావు మాట్లాడుతూ కోర్టు స్టేలు తాత్కాలికమేనని, ప్రజా క్షేత్రంలో దోషిగా నిలవక తప్పదని జంగాపై విమర్శలు చేశారు. బ్యాంకును దివాళా తీయించిన జంగాకు ఎర్రబెల్లిని విమర్శించే అర్హత లేదన్నారు. జంగా అక్రమాలకు కాంగ్రెస్ నేత ఉత్తమ్‌కుమార్‌రెడ్డి లాంటి నాయకులు అండగా నిలవడం సిగ్గుచేటని పేర్కొన్నారు. ఈ సమావేశంలో నేతలు జన్ను జఖార్య, బీరవెల్లి భరత్‌కుమార్‌రెడ్డి, నరేందర్‌రెడ్డి, ఇండ్ల నాగేశ్వర్‌రావు, మరుపల్ల రవి, నయీమ్, బైరి వెంకట్రాజం, అరూరి రంజిత్, కమరున్నీస, రహీమున్నీస, పద్మ పాల్గొన్నారు.

ఆంధ్రా ఇంజనీర్లను పంపించాలి

కేటీపీపీ ఎదుట ఇంజనీర్ల ఆందోళన - నల్లబ్యాడ్జీలతో నిరసన



చెల్పూర్‌లోని కేటీపీపీ ఎదుట ఆందోళన చేస్తున్న ఇంజనీర్లు

గణపురం (జయశంకర్ జిల్లా) : ఆంధ్రా ఇంజనీర్లను వెంటనే స్వస్థలాలకు పంపించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ ఇంజనీర్స్ అసోసియేషన్, తెలంగాణ స్టేట్ ఎలక్ట్రిసిటీ అసిస్టెంట్ ఇంజనీర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఇంజనీర్లు డిమాండ్ చేశారు. గణపురం మండలంలోని చెల్పూర్ వద్ద గల కాకతీయ థర్మల్ పవర్ ప్లాంట్(కేటీపీపీ) ఎదుట శనివారం ఇంజనీర్లు ఆందోళన నిర్వహించారు. ఉదయం విధులకు వెళ్లే సమయంలో ఇంజనీర్లు నల్లబాడ్జీలు ధరించి ప్రధాన ద్వారం ఎదుట నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అసోసియేషన్ నేతలు మాట్లాడుతూ తెలంగాణ ఇంజనీర్లకు ఇచ్చిన ప్రమోషన్ల మీద రిలీవ్ అయిన ఆంధ్రా ఇంజనీర్లు కోర్టుకు వెళ్లారన్నారు.అయితే కోర్టు ఆదేశాలతో యాజమాన్యం ప్రమోషన్లను వెనక్కి తీసుకోడానికి సిద్ధమవుతుందన్నారు. దీంతో తెలంగాణ ఇంజనీర్లకు అన్యాయం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆంధ్రా ఇంజనీర్లను వెంటనే స్వస్థలాలకు పంపించాలని వారు డిమాండ్ చేశారు. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు కేటీపీపీలో నిరసన కార్యక్రమాలు జరుగుతాయని సంఘం నేతలు పేర్కొన్నారు.

ఒత్తిడి తెస్తున్న స్పీకర్ అనుచరులు, పోలీసులు

గణపురం మత్స్య సొసైటీ డైరెక్టర్ రమేష్



హెచ్‌ఆర్సీ కార్యాలయం వద్ద రమేష్ కుటుంబం

గణపురం(జయశంకర్ జిల్లా) : మండలకేంద్రమైన గణపురంలోని మత్స్య సొసైటీలో డైరెక్టర్‌గా గెలిచిన తనను స్పీకర్ అనుచరులు, పోలీసులు భయబ్రాంతులకు గురిచేస్తున్నారని బుర్రకాయలగూడానికి చెందిన మునిగాల రమేష్ భార్య దీప, తండ్రి మూగయ్యతో కలిసి శనివారం హైదరాబాద్‌లోని మానవ హక్కుల సంఘం కమిషనర్‌ను కలిసి ఫిర్యాదు చేశారు. ఈ నెల 21న జరిగిన గణపసముద్రం సరస్సు మత్స్య సొసైటీ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ బలపర్చిన డైరెక్టర్ అభ్యర్థిగా తాను గెలుపొందానని రమేష్ తెలిపారు. ఈ ఎన్నికల్లో మొత్తం టీడీపీ బలపర్చిన ఐదుగురం అభ్యర్థులం గెలుపొందామని పేర్కొన్నారు. 22వ తేదీన అధ్యక్ష ఎన్నిక జరగాల్సి ఉండగా ఎన్నికల అధికారి రాకుండా స్పీకర్ మధుసూదనాచారి, మత్స్యశాఖ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అడ్డుకున్నారని రమేష్ చెప్పారు. 22న సాయంత్రం నుంచి స్పీకర్ అనుచరులు, స్థానిక నాయకులు, పోలీసులు టీఆర్ఎస్‌కు అనుకూలంగా ఓటు వేయాలని ఒత్తిడి తెచ్చారన్నారు. దీంతో తాను భయపడి వేరేచోట తలదాచుకుంటున్నానని తెలిపారు. అయినప్పటికీ తన భార్య, తల్లిదండ్రులపై వివిధ రకాలుగా ఒత్తిడి చేస్తూ బెదిరింపులకు పాల్పడుతున్నారన్నారు. గణపురం మత్స్య సంఘం అధ్యక్ష ఎన్నికల్లో స్వేచ్ఛగా తాను ఓటు వేసే అవకాశాన్ని కల్పించాలని, తన కుటుంబానికి రక్షణ కల్పించాల్సిందిగా హెచ్‌ఆర్సీకి ఇచ్చిన లేఖలో రమేష్ పేర్కొన్నారు.

నేత్రదానంతో మరో జన్మ



సూర్య స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఏరియా ఆస్పత్రిలో నేత్రాల సేకరణ (ఫైల్)

కన్నుమూసినా లోకాన్ని చూసే ఏకైక అవకాశమిదే

నేత్రదానంపై స్వచ్ఛంద సంస్థల విస్తృత ప్రచారం

సెప్టెంబరు 5 వరకు నేత్రదాన పక్షోత్సవాలు

■ ఆంధ్రజ్యోతి, మహబూబాబాద్

సర్వేంద్రియానాం నయనం ప్రదానం అన్నారు పెద్దలు. జీవితాంతం మనకు ప్రపంచాన్ని చూపించే కళ్లను, మనం కాలం చేసిన తర్వాత అంధులకు అందిస్తే వారికి కంటిచూపు వస్తుంది. ఈ దిశగా చొరవ చూపే మనసున్న మనుషులు ఎందరో ఉన్నారు. స్వచ్ఛంద సంస్థలు ఎన్నో ఉన్నాయి. వాటిని స్ఫూర్తిగా తీసుకొని ప్రతీ ఒక్కరు ముందుకుసాగాలి. నేత్రదానానికి ధైర్యంగా ముందుకురావాలి. మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ, సోనియా గాంధీ 1986 ఆగస్టు 25వ తేదీన మొట్టమొదటి సారిగా నేత్రదాన వాగ్దానం చేశారు. నాటి నుంచి ప్రతీ సంవత్సరం దేశ వ్యాప్తంగా ఈ పక్షోత్సవాలు జరుపుతున్నారు. గత శుక్రవారం నుంచి జాతీయ నేత్రదాన పక్షోత్సవాలు ప్రారంభమయ్యాయి. ఇవి సెప్టెంబర్ 5వ తేదీ వరకు కొనసాగనున్న నేపథ్యంలో కథనమిది.

50కి పైగా లయన్స్‌క్లబ్‌ల చొరవతో..

ఉమ్మడి వరంగల్ జిల్లాలో దాదాపు 50కి పైగా ఉన్న లయన్స్ క్లబ్‌ల పరిధిలోని సుమారు 1,800 మంది సభ్యులు ఈ సత్సంకల్పాన్ని తీసుకొని సమాజంలోని అన్ని వర్గాల్లో చైతన్య పర్చేందుకు ముందుకు సాగుతున్నారు. ప్రస్తుత మహబూబాబాద్ జిల్లాలో లయన్స్ క్లబ్, సూర్య స్వచ్ఛంద సేవా సంస్థల ఆధ్వర్యంలో ఇప్పటి వరకు 600 జతలకు పైగా నేత్రాలను సేకరించారు. ఎక్కడైనా మరణం సంభవించిందని తెలిసిన వెంటనే ఆయా క్లబ్‌ల ప్రతినిధులు స్పందిస్తున్నారు. మృతుల కుటుంబాలను ఒప్పించి నేత్రాలనుసేకరిస్తున్నారు. ఆపై హైదరాబాద్ ఐ ఇనిస్టిట్యూట్‌కు నిర్ణీత కాలంలో పంపిస్తున్నారు.

నేత్రదానం చేయాలిలా..

☛ ఏ వయసువారైనా మరణించిన 6 గంటల్లోగా నేత్రాలను సేకరించాలి. కంటి అద్దాలు ధరించేవారు, మధుమేహ రోగులు, అధిక రక్తపోటు, కంటి శుక్లాల ఆపరేషన్ చేయించుకున్న వారైనా సరే నేత్రదానం చేయవచ్చు.

☛ ఎయిడ్స్, కామెర్లు, కుక్కకాటు, సిఫిలిస్, రక్త క్యాన్సర్, నీటిలో మునిగిన, కుష్ఠురోగులు, ఒళ్ళు కాలటం వల్ల మరణించిన వారి కళ్లు కార్నియాగ్రాఫ్టింగ్‌కు పనికి రావు. కానీ, పరిశోధనలకు వాడుతారు.

☛ ఇళ్లలో, బంధువుల ఇళ్లలో గాని మరణిస్తే ముందుగా నేత్రదాన కేంద్రానికి ఫోన్ చేయాలి. గదిలో ఫ్యాన్ ఆఫ్ చేసి, మృతుని కళ్లని మూసివుంచి కంటిరెప్పలపై తడిగుడ్డను గానీ, గుడ్డపై ఐస్‌ముక్కలు గానీ ఉంచాలి.

☛ మృతుడి తల కింద తలగడను ఉంచాలి. నిపుణులు మృతుని వద్దకే వచ్చి 15-20 నిమిషాల్లో ప్రక్రియను పూర్తి చేస్తారు. ఆకారంలో ఎటువంటి వికృతం కలగదు. నేత్రదాత గురించి, నేత్రదాత గ్రహీత గురించి రహస్యంగా ఉంచుతారు.

433 జతల నేత్రాలు సేకరించాం



మహబూబాబాద్ లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో 433 జతల నేత్రాలను సేకరించాం. 2006 లయన్స్ క్లబ్ చార్టర్ ప్రెసిడెంట్‌గా ఉన్న డాక్టర్ వి.నర్సింహారెడ్డి ఆధ్వర్యంలో నేత్రాల సేకరణకు శ్రీకారం చుట్టాం. ఏటేటా ఎన్నుకునే లయన్స్‌క్లబ్ పాలకవర్గ కమిటీ సమష్టి కృషి ద్వారా నేత్రదానంపై విస్తృత ప్రచారం చేస్తూ ఎక్కడైన మరణం చోటు చేసుకుందని తెలిస్తే వెంటనే లయన్స్ సభ్యులు అక్కడికి చేరుకుని మృతుల బంధువులను నేత్రదానానికి ఒప్పించి సేకరణ చేస్తున్నాం.

- పీవీ ప్రసాద్, పూర్వ అధ్యక్షుడు, లయన్స్‌క్లబ్ మహబూబాబాద్

188 జతల నేత్రాలు సేకరించాం



మేం మా సేవా సంస్థ ద్వారా 2009 నుంచి ఇప్పటి వరకు మహబూబాబాద్, నెక్కొండ, కేసముద్రం, మరిపెడ, కురవి, బయ్యారం, డోర్నకల్‌లలో 188 జతల నేత్రాలను సేకరించి హైదరాబాద్‌లోని ఎల్వీ ప్రసాద్ ఆస్పత్రికి అందజేశాం. ఈ ప్రక్రియ నిరంతరంగా కొనసాగిస్తున్నాం. మరింత మంది నేత్రదానానికి ముందుకురావాలి.

- అడ్డిచర్ల మాధవరావు, వ్యవస్థాపక అధ్యక్షుడు సూర్య స్వచ్ఛంద సేవా సంస్థ, మానుకోట

నేడు బీజేపీ విస్తృతస్థాయి సమావేశం

శాయంపేట : మండలకేంద్రంలోని పద్మశాలీ భవన్‌లో ఆదివారం నిర్వహిస్తున్న బీజేపీ విస్తృతస్థాయి సమావేశాన్ని జయప్రదం చేయాలని మండల అధ్యక్షుడు గిద్దెమారి సురేష్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. బూత్ అధ్యక్ష, కార్యదర్శులు, మండల ముఖ్యనాయకులు, జిల్లా బాధ్యులు హాజరుకావాలని కోరారు. ముఖ్యఅతిథిగా జిల్లా ఇన్‌చార్జి కట్ల సుధాకర్, రాష్ట్ర కార్యవర్గసభ్యులు చకిలం రవీందర్, చందుపట్ల కీర్తిరెడ్డి హాజరవుతారన్నారు.

టీఆర్ఎస్‌వీ కమిటీల ఏకగ్రీవ ఎన్నిక

ఆత్మకూరు : గూడెప్పాడ్ విట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో టీఆర్ఎస్‌వీ నూతన కమిటీ అధ్యక్షుడిగా ప్రసాద్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గూడెప్పాడ్‌లోని విట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం నూతన టీఆర్ఎస్‌వీ కమిటీ ఎన్నిక జరిగింది. ఇన్‌చార్జిగా టి.ప్రవీణ్, కన్వీనర్‌గా నాగరాజు, జనరల్ సెక్రటరీగా వంశీకృష్ణ, వైస్ ప్రెసిడెంట్‌లుగా వరుణ్, సందీప్, రామకృష్ణ, కార్యదర్శులుగా సయ్యద్‌ఖాసిం, శ్రీకాంత్, అలాగే ఆత్మకూరులోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నూతన కమిటీ అధ్యక్షుడిగా శ్రీశైలం, వైస్ ప్రెసిడెంట్‌లుగా భరత్, రమ్య, సెక్రటరిగా దీపిక, జనరల్ సెక్రటరిగా రాజేష్, సహాయ కార్యదర్శులుగా మానస, స్పందన, నాగశ్రీలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు టీఆర్ఎస్‌వీ జిల్లా కోఆర్డినేటర్ రఘుపతి, జిల్లా ప్రధాన కార్యదర్శి అర్షం మధుకర్ తెలిపారు.

స్వర్ణభారతి నూతన కార్యవర్గం


నూతన కమిటీని ఎన్నుకుంటున్న మహిళా సంఘం సభ్యులు

ఆత్మకూరు : స్వర్ణ భారతి నూతన మండల అధ్యక్షురాలుగా చిలువేరు అనితను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆత్మకూరులోని స్వర్ణభారతి మండల సమాఖ్య భవనంలో నూతన మండల కమిటీని ఏపీఎం లలితాదేవి, కోఆర్డినేటర్ చీర్ల సాంబరెడ్డి సమక్షంలో ఏకగ్రీవంగా శనివారం ఎన్నుకున్నారు. అధ్యక్షురాలిగా చిలువేరు అనిత (అక్కంపేట), కార్యదర్శిగా మోరె కవిత (పెద్దాపురం), కోశాధికారిగా జంగా విజయలక్ష్మి (ఆత్మకూరు), ఉపాధ్యక్షురాలిగా వేముల రాధ (లింగమడుగుపల్లె), సహాయ కార్యదర్శిగా సోలెంక కవిత (చౌళ్లపల్లి)తోపాటు ఆఫీసర్ బేరర్స్‌గా ఐదుగురిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఏపీఎం లలితాదేవి తెలిపారు. నూతన కమిటీని ఏపీఎం లలితాదేవి, కోఆర్డినేటర్ చీర్ల సాంబరెడ్డి అభినందించారు.

ఎన్టీఆర్ ట్రస్టు స్కూల్‌లో ఎంఆర్ వ్యాక్సిన్ల పంపిణీ


ఎన్టీఆర్ ట్రస్టు స్కూల్‌లో టీకాలు వేస్తున్న సిబ్బంది

వరంగల్ రూరల్ కల్చరల్ : గీసుగొండ పీహెచ్‌సీ పరిధిలో మచ్చాపురం గ్రామశివారులో ఎన్టీఆర్ ట్రస్టు స్కూల్‌లో శనివారం మీజిల్స్, రుబెల్లా టీకాలను వేశారు. హైస్కూల్ 175మంది విద్యార్థులు ఉండగా ఇందులో 160మంది విద్యార్థులకు ఎంఆర్ వ్యాక్సిన్లు వేశారు. ఈ సందర్భంగా ఈ టీకాల కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా ఎంఆర్ వ్యాక్సిన్‌ల అధికారి డీఐవో డాక్టర్ రాంమనోహర్‌రావు మాట్లాడారు. కార్యక్రమంలో గీసుగొండ పీహెచ్‌సీ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సౌజన్య, డీఈఎంవో డాక్టర్ పి.స్వరూపారాణి, ఆశవర్కర్లు, ఏఎన్ఎంలు, సూపర్‌వైజర్లు, స్కూల్ టీచర్లు, స్కూల్ విద్యార్థులు పాల్గొన్నారు.

'జానపద దినోత్సవాన్ని జయప్రదం చేయాలి'

పరకాల : పట్టణంలో సోమవారం నిర్వహిస్తున్న ప్రపంచ జానపద దినోత్సవాన్ని కళాకారులు విజయవంతం చేయాలని తెలంగాణ రాష్ట్ర జానపద కళాకారుల సంఘం జోనల్ సలహాదారులు కాటూరి శ్రీధరాచార్య పిలుపునిచ్చారు. శనివారం పట్టణంలోని స్మారక భవనంలో కళాకారుల ముఖ్యనాయకుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కార్యక్రమానికి గౌరవ అధ్యక్షులుగా జిల్లా కలెక్టర్ ప్రశాంత్‌జీవన్ పాటిల్, జోనల్ అధ్యక్షుడు గడ్డం సుధాకర్, మామిడి హరికృష్ణ, రసమయి బాలకిషన్ పాల్గొంటారన్నారు. నిమ్మల రాజు, శనిగరపు సాంబయ్య, కీర్తి సమ్మక్క, వెంకన్న పాల్గొన్నారు.





పరకాలలో విగ్రహం కొనుగోలు చేసి తీసుకెళ్తున్న భక్తులు, మున్నూరుకాపు సంఘం ఆధ్వర్యంలో.. మెయిన్ రోడ్‌లో.. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో..

కొలువు దీరిన గణనాథులు

ఆత్మకూరు : వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని శుక్రవారం ఊరూరా విఘ్నేశ్వరులు కొలువు దీరారు. సాయంత్రం 5గంటల నుంచి రాత్రి 2గంటల వరకు మండపాలలో వేదపండితులు మంత్రోచ్ఛరణల మధ్య ప్రతిష్ఠాపన చేశారు. ఈ సందర్భంగా మహిళలు, యువతులు, విద్యార్థులు భక్తి శ్రద్ధలతో పాలు, పంచామృతాలు, పండ్లు తీసుకొని మంగళహారతులతో మండపాళకు భారీ సంఖ్యలో తరలివచ్చారు. వినాయక అనుగ్రహం కోసం అర్ధరాత్రి వరకు మండపాల వద్ద పూజలు నిర్వహించారు. యువకులు భక్తిపాటలతో భజనలు చేశారు.

శాయంపేటలో..

శాయంపేట : మండలంలో వినాయక చవితి వేడుకలను శుక్రవారం ఘనంగా జరుపుకున్నారు. భజన మండలి సభ్యులు గ్రామాల్లో మండపాలను ఏర్పాటు చేసి గణనాథులను ప్రతిష్టించారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలను నిర్వహించారు. కాగా, నవరాత్రులు ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లను నిర్వాహకులు. గ్రామాల్లో వివిధ ఆకృతుల్లో గణపతి విగ్రహాలు భక్తులను ఆకట్టుకుంటున్నాయి.

గీసుగొండలో..

గీసుగొండ : వినాయక చవితి సందర్భంగా మండలంలోని పలుగ్రామాల్లో గణనాథులను ప్రతిష్ఠించి ప్రత్యేకపూజలు చేపట్టారు. ఈ సందర్భంగా వినాయక మండళుల వద్ద ప్రత్యేక ఏర్పాట్లను చేశారు. విద్యుత్ దీపాలతో అలంకరించారు. కాగా, మండలకేంద్రం గీసుగొండ శివాలయంలో ప్రత్యేక ఏర్పాట్లతో గణనాథుని విగ్రహాన్ని ప్రతిష్ఠించారు. గత 30సంవత్సరాలుగా ఈ ఆలయంలో వినాయక నవరాత్రి ఉత్సవాలను భక్తి శ్రద్ధలతో నిర్వహిస్తుండటంతో ఇక్కడి ఉత్సవాలకు ప్రత్యేకత చేకూరింది.


పరకాలలో పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుడి విగ్రహం

దామెరలో..

దామెర : ఆది దేవునిగా పూజలు అందుకునే విఘ్నాలు తీర్చే వినాయకుడు వాడవాడలా కొలువుదీరాడు. శుక్రవారం వినాయకచవితి పర్వదినం పురస్కరించుకుని మండలంలోని వివిధ గ్రామాల్లో ఎక్కడా చూసినా గణపతి ప్రతిమలే కనిపించాయి. దామెర, వెంకటాపూర్, ఒగ్లాపూర్, ముస్త్యాలపల్లి, ఊరుగొండ, సింగరాజుపల్లిలో భారీ వినాయక విగ్రహాలను ప్రతిష్ఠించారు. వినాయక మంటపాల ఆవరణల్లో ఎక్కువగా డీజే సౌండ్ సిస్టమ్స్‌తో హోరెత్తిస్తున్నారు. ఈ సందర్భంగా భక్తి ప్రపత్తులతో కొలువుదీరిన గణనాథున్ని భక్తులు భజనలతో కొలవడం ప్రారంభించారు.

మట్టి వినాయకుల విగ్రహాల పంపిణీ..

పరకాల : పట్టణంలోని పద్మశాలి అఫీసియల్స్, ప్రొఫేషనల్స్ అసోసియేషన్స్ (పోపా)ఆధ్వర్యంలో మట్టి వినాయకుల విగ్రహాలను శుక్రవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పోపా అధ్యక్షుడు డాక్టర్ పోతాని రాజేశ్వరప్రసాద్ మాట్లాడుతూ సామాజిక సేవా కార్యక్రమంలో భాగంగానే 500మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పోపా నాయకులు మోత్కూరి నిరంజన్, పన్నాటి సత్యనారాయణ, చిదురాల దేవేందర్, కోమాకుల రాజేందర్, వినయ్‌కుమార్, శ్రీనివాసులు, రాచర్ల అశోక్, లక్ష్మణ్, శ్రీధర్, నరేందర్, అనిల్, శ్రీనివాస్, భిక్షపతి, రాజేందర్, పున్నంచందర్, సతీష్, చరణ్, సంతోష్ పాల్గొన్నారు.

ఘనంగా మదర్ థెరిస్సా జయంతి

పరకాల : ప్రేమతో వికలాంగులను మదర్ థెరిస్సా అక్కున చేర్చుకున్నారని తెలంగాణ వికలాంగుల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు జన్ను రాజు కొనియాడారు. స్థానిక నగర పంచాయతీ ఆవరణంలో మదర్‌థెరిస్సా 106వ జయంతిని పురస్కరించుకొని శనివారం వికలాంగుల ఫోరం ఆధ్వర్యంలో కేక్ కట్‌చేసి పండ్లను పంచిపెట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నగర పంచాయతీ చైర్మన్ రాజభద్రయ్య, కమిషనర్ రాజేశ్వర్ పాల్గొని మాట్లాడారు. మదర్ థెరిస్సా సేవ ప్రపంచానికే ఆదర్శనీయమని అన్నారు. తన ఆలోచనలను, సిద్ధాంతాలను ప్రతీ ఒక్కరు ముందుకు తీసుకుపోవాలన్నారు. మదర్ థెరిస్సా సేవాభావంతో ప్రతీ ఒక్కరి హృదయాల్లో స్థిరస్థాయిగా ఉండి పోయారని అన్నారు. కార్యక్రమంలో టీవీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌని యాదగిరి, అన్న మహేష్, మహబూబ్‌అలీ, ఈర్ల సాంబయ్య, దొగ్గెల కుమారస్వామి, శ్రీధర్, దుర్గయ్య, ప్రతాప్, చెలిగామ శ్రీనివాసరావు, ఆడెపు సోమన్న, రాజయ్య పాల్గొన్నారు.


నగర పంచాయతీ ఆవరణలో కేక్‌కట్ చేస్తున్న రాజభద్రయ్య, రాజేశ్వర్


వ్యాపారస్తులను తహసీల్దార్ ఎదుట బైండోవర్ చేస్తున్న సీఐ కరుణశ్రీ

గుడుంబా స్థావరాలపై దాడులు

సంగెం : మండలంలోని బాల్‌నాయక్ తండా, గట్టుకింది తండా తదితర తండాల్లో వర్ధన్నపేట ఎక్సైజ్ సీఐ కరుణశ్రీ నేతృత్వంలో శనివారం గుడుంబా స్థావరాలపై దాడులు చేసి.. ఆయాతండాల గిరిజన కుటుంబాలకు కౌన్సెలింగ్ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గుడుంబాతో పలు కుటుంబాలు ఇబ్బందులపాలవుతున్నారని.. పూర్తిస్థాయిలో గుడుంబా నియంత్రణకు సహకరించాలని అన్నారు. గుడుంబా మానివేసిన కుటుంబాలను ప్రభుత్వం ఆదుకుంటుందని తెలిపారు. అనంతరం ఎక్సైజ్ ఎస్సై జయశ్రీతోపాటు సిబ్బంది మొక్కలు నాటి, వాటి పరిరక్షణ బాధ్యతను స్థానిక ప్రజలకు అప్పగించారు. మండలకేంద్రంలో బెల్లం అమ్మకాలు పూర్తిస్థాయిలో నిరోధించాలని.. ఇందుకుగాను వ్యాపారస్థులను తహసీల్దార్ సత్యనారాయణ ఎదుట బైండోవర్ చేశారు.


వడ్డెపల్లి మండల ఆఫీస్ ఎదుట కొలువుదీరిన గణపయ్య


హన్మకొండలో పూజలందుకుంటున్న లంబోదరుడు


వరంగల్ ఆర్‌ఎన్‌టీ రోడ్‌లో ఏర్పాటు చేసిన గడ్డి గణపతి


వరంగల్ ఎస్‌వీఎన్ రోడ్‌లోని వెంకటేశ్వర గుడి సమీపంలో..


హన్మకొండలో మయూర వాహనంపై కొలువుదీరిన గణనాథుడు


హన్మకొండ రాగన్న దర్వాజ శ్రీరాం మిత్ర ఆధ్వర్యంలో



రూరల్ జిల్లా శాయంపేటలో ఆదిశేషుడిపై ఆదిదేవుడు..


జయములివ్వు బొజ్జ గణేశా..

- కన్నులపండువగా ప్రారంభమైన గణపతి నవరాత్రి ఉత్సవాలు
- ఎటుచూసినా గణపయ్యలు కొలువుదీరిన మండపాలే
- ఆకట్టుకుంటున్న భిన్న ఆకృతుల గణనాథులు
- ఐదు జిల్లాల్లో తళుకులీనుతున్న ఆధ్యాత్మిక కాంతులు


తొర్రూరు పట్టణ కేంద్రంలో ఆకులతో ఏర్పాటు వినాయకుడి ప్రతిమ


మహబూబాబాద్ పట్టణంలో కొలువుతీరిన గణనాథుడు


వరంగల్‌లోని గిర్మాజీపేట నవజ్యోతి ఆధ్వర్యంలో కొలువు దీరిన గణనాథుడు


హన్మకొండ వికాస్ నగర్‌లో..


వేయిస్తంబాల గుడిలో జరిగిన గణపతి పూజలో పాల్గొన్న రాష్ట్ర బాలల హక్కుల రక్షణ కమిషన్ చైర్మన్ గుడిమళ్ల రవికుమార్

వరంగల్ కల్చరల్

వినాయకచవితి పర్వదినాన్ని పురస్కరించుకొని గణపతి నవరాత్రి ఉత్సవాలు శుక్రవారం కన్నులపండువగా ప్రారంభమయ్యాయి. వరంగల్ అర్బన్, రూరల్, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, జనగామ జిల్లాల్లో గణనాథులు పెద్ద సంఖ్యలో కొలువుదీరారు. సంప్రదాయసిద్ధంగా పూజలు చేసి వినాయకుడిని ప్రతిష్ఠించారు. ప్రత్యేకంగా అలంకరించిన మండపాల్లో ఆకట్టుకునే ఆకృతుల్లో కొలువుదీరిన గణపయ్యలు భక్తజనాన్ని విశేషంగా ఆకట్టుకంటున్నారు.

నగరంలో...

చారత్రిక వరంగల్ నగరంలో గణపతి నవరాత్రి ఘనంగా మొదలయ్యాయి. గణపతి బప్పా మోరియా..! మంగళమూర్తి మోరియా.. జైబోలో గణేష్ మహారాజ్‌కీ జై.. అంటూ నినాదాలతో యువకులు నృత్యాలు, డప్పు చప్పుళ్ల మోతల మధ్య గణపయ్య ప్రతిమలను మండపాలలో ప్రతిష్టింప చేశారు. శుక్రవారం ఉదయం 11 గంటల నుంచి ప్రారంభమైన గణపతి విగ్రహాల ప్రతిష్టాపనలు గంటల తరబడి ఊరేగింపుల మధ్య రాత్రి 10 గంటల వరకు కూడా కొనసాగాయి. సర్వాంగ సుందరంగా అలంకరింప చేసిన మండపాలలో కొలువైన గణనాథులు తొలి పూజలందుకున్నారు. ఇంటింటా ఉదయమే తలంటు స్నానం చేసి నూతన వస్త్రాలతో బుల్లి గణపయ్యలకు భక్తితో, మొకరిల్లి పూజలు నిర్వహించారు. హన్మకొండ ఆర్టీసీ క్రాస్ రోడ్స్‌లోని అంబేద్కర్ విగ్రహం వద్ద 12 ఫీట్ల గణనాథుని వేడుకగా తీసుకొచ్చి పూజాదికాలు ప్రారంభించారు. పబ్లిక్ గార్డెన్స్ నుంచి అంబేద్కర్ చౌక్, అటు రాంనగర్ ఏరియా మొత్తం విద్యుత్‌కాంతులతో తళుకులీనుతున్నాయి.

హన్మకొండలోని బ్రాహ్మణవాడ, ఎక్సైజ్ కాలనీ, అడ్వకేట్స్ కాలనీ, కేఎల్‌ఎన్ రెడ్డి కాలనీ, టైలర్‌స్ట్రీట్, సుధానగర్, తదితర ప్రాంతాల్లో భారీ విగ్రహాలను ప్రతిష్టింప చేశారు. అలాగే హన్మకొండ చౌరస్తాలోని సీపీరెడ్డి, జీవన్‌లాల్, ప్రొద్దుటూరి కాంప్లెక్స్‌లలో కూడా నవరాత్రి వేడుకలను ప్రారంభించారు. వరంగల్ రైల్వే గేట్, దుర్గేశ్వరాలయం, పిన్నవారివీధి, బట్టల బజార్, సునీల్ థియేటర్ కాంప్లెక్స్, ఓసిటీ, కాశీబుగ్గ ప్రాంతాల్లో రకరకాల భంగిమలలో భక్తులను ఆకర్షించేలా వినాయక ప్రతిమలను మండపాలలో ప్రతిష్టింప చేసి పూజలు నిర్వహించారు. కాజీపేట పట్టణం పరిసర ప్రాంతాల్లో వందకు పైగా విగ్రహాలను ప్రతిష్టించారు.

వేయిస్తంభాల ఆలయంలో..

చారిత్రక వేయిస్తంభాల రుద్రేశ్వరాలయంలో ఆది దేవుడి నవరాత్రి ఉత్సవాలు ఘనంగా ఆరంభమయ్యాయి. వరసిద్ది వినాయకుడిగా మూషిక వాహన అవతారంలో అలంకరించారు. ఆలయ ప్రధానార్చకుడు గంగు ఉపేంద్రశర్మ ఆధ్వర్యంలో ప్రముఖ వ్యాపారి వెనిశెట్టి సుబ్రమణ్యం గృహం నుంచి 10 అడుగుల మట్టి గణపయ్యను ఊరేగింపుగా ప్రత్యేక రథంపై మేళతాళాలతో తీసుకొచ్చి ఆలయ నాట్యమండపంలో ప్రతిష్టింప చేశారు. రాష్ట్ర బాలల హక్కుల రక్షణ కమిషన్ చైర్మన్‌గా నియమితులైన గుడిమళ్ల రవికుమార్ ఆలయాన్ని సందర్శించి గణపతి మహా నవరాత్రి వేడుకలను జ్యోతి వెల్గించి ప్రారంభించారు. ప్రముఖ ఆధ్యాత్మిక వేత్తలు, గాయత్రి గ్రానైట్స్ అధినేత ఒద్దిరాజు వెంకటేశ్వర్లు, ఆర్యవైశ్య నేత గట్టు మహేష్‌బాబు, స్థానిక కార్పొరేటర్ వేముల శ్రీనివాస్ తదితర ప్రముఖులు ప్రారంభ వేడుకల్లో పాల్గొన్నారు. మధ్యాహ్నం ఆలయ ప్రాంగణంలోని ఆంజనేయ స్వామి సన్నిధిలో కుంజల మహేష్ సహకారంతో మహాగణపతి హోమాన్ని నిర్వహించారు. సాయంత్రం పురాణ పండితులు సోమశేఖర శర్మ శమంతకోపాఖ్యానం నిర్వహించారు. రాత్రి తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో నీలాధీరజ్ బృందం సంప్రదాయ కూచిపూడి నృత్యాలు ప్రదర్శించింది.


కాజీపేట బాపూజీనగర్‌లో వివాదానికి దారితీసిన ప్రతిమ ఇదే..

కలెక్టర్ అమ్రపాలి.. బాలగణేశుడు..


వివాదాస్పదంగా మారిన విగ్రహం • బెడిసికొట్టిన యువజన సంఘం క్రియేటివిటీ మరో విగ్రహంతో పూజలు

కాజీపేట టౌన్(వరంగల్ అర్బన్ జిల్లా): వినాయక చవితిని పురస్కరించుకుని గణేష్ మండపాల్లో వివిధ ఆకృతుల్లో గణనాథులను ఏర్పాటు చేయడం సర్వసాధారణమైంది. కాజీపేట బాపూజీనగర్ గణేష్‌మండలికి చెందిన యూత్ సభ్యులు మాత్రం తాము ఏర్పాటుచేసే వినాయక ప్రతిమ వైవిధ్యంగా ఉండాలని తలిచారు. అప్పటికే వరంగల్ అర్బన్ జిల్లా కలెక్టర్ అమ్రపాలి అంకితభావంతో స్ఫూర్తిపొందిన వారంతా ఓ ఆలోచనకు వచ్చారు. కలెక్టర్ అమ్రపాలి చేతుల్లో బాలగణేషుడు ఉండేలా ప్రత్యేక ప్రతిమ తయారీకి బాపూజీనగర్‌లోనే ఉన్న తయారీదారులకు ఆర్డర్ ఇచ్చారు. ఒడిశాకు చెందిన కళాకారులతో ఈ ప్రతిమ తయారీ పూర్తయింది. 25న శుక్రవారం వినాయక చవితి సందర్భంగా ప్రతిష్ఠించేందుకు యూత్ సభ్యులు ఏర్పాట్లు చేసుకున్నారు. ఇంతలో ఈవిషయం మీడియాలో వైరల్ అయింది. మానవమాత్రుల చేతిలో బాలగణేషుడు ఉన్నట్లుగా విగ్రహం తయారీ చేయడంపై విమర్శలూ వెల్లువెత్తాయి. విషయం వివాదస్పదంగా మారడంతో విగ్రహం తయారీకి ఆర్డర్ ఇచ్చిన బాపూజీనగర్ గణేష్‌మండలి నిర్ణయాన్ని మార్చుకుంది. దాని బదులు మరో వినాయక ప్రతిమను తీసుకెళ్లి ప్రతిష్ఠించి, పూజలు చేశారు. ఈనేపథ్యంలో వినాయక ప్రతిమల తయారీకేంద్రం వారు వివాదానికి కారణమైన విగ్రహంలో స్త్రీ మూర్తి ప్రతిమ రూపురేఖలు కనిపించకుండా చేశారు. పోలీసులు ప్రతిమల తయారీ కేంద్రానికి చేరుకునేసరికి, దుకాణాన్ని మూసివేశారు.


వరంగల్ బట్టల బజార్‌లోని బట్టల వర్తక సంఘం ఏర్పాటు చేసిన వినాయకుడు


వరంగల్ కాశిబుగ్గలోని కొలువుదీరిన గణనాథుడు..


నక్కలగుట్టలోని వాటర్ ట్యాంక్ వద్ద కొలువు దీరిన గణనాథుడు


వరంగల్‌లోనిపాపయ్యపేట చమన్‌లోని మణికంఠ హోటల్‌లో త్రీ వీలర్‌పై వినాయకుడు


హన్మకొండ టైలర్ స్ట్రీట్‌లో..


రామన్నపేటలో ఏకశిల గజానన మండలి ఆధ్వర్యంలో వెదురు బొంగులతో ఏర్పాటు చేసిన విఘ్నేశ్వరుడు


వినాయక విగ్రహం వద్ద పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే ఎర్రబెల్లి దయాకర్‌రావు


మామునూరు బెటాలియన్‌లో పూజలు నిర్వహిస్తున్న కమాండెంట్ చెరాయిల్ సన్ని, సతీమణి లిస్సీ


వరంగల్ గీతా భవన్ సమీపంలో శ్రీ సిద్ధి విఘ్నేశ్వర ఉత్సవ కమిటీ వారి గవ్వల వినాయకుడు.

ఐఐసీటీ శాస్త్రవేత్తలకు 'నైనా సక్సేనా'


కరెంట్ అఫైర్స్



రామచంద్రారెడ్డి ఉప్పుల

జాతీయం

కొత్త నోట్ల విడుదల



గాంధీ సిరీస్‌కు చెందిన కొత్త 50 రూపాయల నీలం రంగు నోట్లను ఆర్‌బిఐ ఆగస్టు 18న విడుదల చేసింది. దీనిపై చారిత్రక నగరం హంపి రాతి రథం చిత్రాన్ని ముద్రించారు. రూ.200 నోటును కూడా ఆగస్టు 25న విడుదల చేసింది. 50 కోట్ల రూ.200 నోట్లను ముద్రించినట్లు ఆర్‌బిఐ ప్రకటించింది.

ట్రిపుల్ తలాక్ చెల్లదు

ట్రిపుల్ తలాక్ చెల్లదని సుప్రీంకోర్టు తీర్పు చెప్పింది. ఈ విధానం రాజ్యాంగానికి, ఖురాన్ మూల సూత్రాలకు విరుద్ధంగా ఉందని వ్యాఖ్యానించింది. ఆగస్టు 22న సుప్రీంకోర్టు తీర్పు వెలువరించింది. తలాక్‌పై సుప్రీంను ఆశ్రయించిన ఐదుగురు మహిళలు సాయరా బానో, ఇష్రత్ జహాన్, గుల్షన్ పర్వీన్, అఫ్రీన్ రెహ్మాన్, అతియా సబ్రీ. ముంబైకి చెందిన భారతీయ ముస్లిం మహిళా ఆందోళన్ సంస్థ ఆరో పిటిషనర్‌గా న్యాయ పోరాటంలో భాగస్వామి అయ్యారు. ఐదుగురు న్యాయమూర్తుల ధర్మాసనం లోని న్యాయమూర్తులు సీజే జస్టిస్ ఖేహార్, జస్టిస్ నారిమన్, జస్టిస్ జోసెఫ్, జస్టిస్ లలిత్, జస్టిస్ నజీర్. ముమ్మారు తలాక్ అనేది మతపరమైన ఆచారమని, దాన్ని ఆరు నెలల పాటు నిలుపుదల చేసి, ప్రభుత్వం ఒక చట్టం చేయడం మేలని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఖేహార్, జస్టిస్ ఎస్.అబ్దుల్ నజీర్‌లు తమ తీర్పులో అభిప్రాయపడ్డారు. మిగతావారు దీనితో ఏకీభవించలేదు. ముమ్మారు తలాక్ రాజ్యాంగ అతిక్రమణేనని వారు పేర్కొన్నారు. ఈ మేరకు 3-2 ఆధిక్యంతో సీజేఐ తీర్పు వెలువరించారు.

అంతర్జాతీయం

'బ్రిటన్ చైల్డ్ జీనియస్' రాహుల్

ప్రఖ్యాత భౌతిక శాస్త్రవేత్తలు ఐన్‌స్టీన్, స్టీఫెన్ హాకింగ్‌లకు మించిన మేధస్సు కలిగినవాడిగా మన్ననలు పొందిన బ్రిటన్‌లోని భారత సంతతి బాలుడు(12) రాహుల్ దోషి బాల మేధావి కిరీటాన్ని దక్కించుకొన్నాడు. చానల్ 4 చైల్డ్ జీనియస్ పేరుతో నిర్వహించిన పోటీలో రాహుల్ విజేతగా నిలిచాడు. 9 ఏళ్ల రోనన్‌తో పోటీ పడి 10-4తో విజయం సాధించాడు.

చైనాలో వేగవంతమైన బుల్లెట్ రైలు



ప్రపంచంలోనే అత్యంత వేగవంతమైన బుల్లెట్ రైలును చైనా 2017 సెప్టెంబరు 21 నుంచి నడపనుంది. బీజింగ్ నుంచి వాణిజ్య రాజధాని షాంఘైకి 1250 కి.మీ. దూరాన్ని ఈ రైలు కేవలం నాలుగున్నర గంటల్లోనే చేరుకోగలదు. 'ఫక్సింగ్' పేరుతో ప్రవేశపెట్టనున్న ఈ బుల్లెట్ రైళ్లు గంటకు 350 కి.మీ. వేగంతో ప్రయాణించగలవు.

రాష్ట్రీయం

ఎలిమినేడులో వైమానిక పార్కు

తెలంగాణలో మూడో వైమానిక పార్కును రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండలం ఎలిమినేడులో ఏర్పాటు చేయనున్నారు. ప్రస్తుతం ఆదిభట్ల, శంషాబాద్‌లలో ఉన్నాయి. కొత్తగా వైమానిక, రక్షణ పరికరాలు తయారీ పరిశ్రమల ఏర్పాటుకు మరికొన్ని సంస్థలు ముందుకొచ్చాయి. ఈ నేపథ్యంలో ఎలిమినేడులో మూడో పార్కు ఏర్పాటు చేయనుంది.

దేశంలోనే అతి పెద్ద ఎఫ్‌డిఐ

ఎస్సార్ ఆయిల్‌ను మాస్కోకు చెందిన చమురు దిగ్గజం రాస్‌నెస్ట్‌కు విక్రయించే ప్రక్రియ పూర్తి అయింది. ఎస్సార్‌కు ఈ విక్రయం వల్ల రూ.83850 కోట్లు లభించాయి. భారత్‌లోకి అతి పెద్ద విదేశీ ప్రత్యక్ష పెట్టుబడి ఇదే. రష్యా నుంచి ఏ దేశానికైనా వెళ్లిన భారీ పెట్టుబడి కూడా ఇదే.

పురస్కారం

జాతీయ క్రీడా అవార్డులు

కేంద్ర ప్రభుత్వం 2017 ఆగస్టు 22న జాతీయ క్రీడా అవార్డులను ప్రకటించింది. ఇద్దరికి ఖేల్ రత్న, 17 మందికి అర్జున, ముగ్గురిని ధ్యాన్‌చంద్, ఏడుగురిని ద్రోణాచార్య అవార్డులకు ఎంపిక చేసింది. ఆగస్టు 29న రాష్ట్రపతిభవన్‌లో జరిగే ప్రత్యేక కార్యక్రమంలో రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ ఈ అవార్డులను క్రీడాకారులకు అందజేస్తారు.

రాజీవ్ ఖేల్‌రత్న..



దేశంలో అత్యున్నత క్రీడా పురస్కారం. ఈ అవార్డు కింద రూ.7.5 లక్షల నగదు ఇస్తారు. దేవేంద్ర ఝఝారియా (పారా అథ్లెట్ - జావెలిన్ త్రో), సర్దార్‌సింగ్ - హాకీ

ద్రోణాచార్య...

కోచ్‌లకు ఇచ్చే అత్యున్నత పురస్కారం. ఈ అవార్డు కింద రూ. 5 లక్షల నగదు బహుమతి ఇస్తారు. ఆర్.గాంధీ (మరణానంతరం) - అథ్లెటిక్స్, హీరానంద్ కటారియా - కబడ్డీ, జిఎస్‌ఎస్‌వి ప్రసాద్ - బ్యాడ్మింటన్, బ్రిజ్‌భూషణ్ మొహంతి - బాక్సింగ్, పి.ఎ.రాఫెల్ - హాకీ, సంజయ్ చక్రోబర్తి - షూటింగ్, రోషన్ లాల్ - రెజ్లింగ్

అర్జున..

17 మందిని అర్జున అవార్డుకి ఎంపిక చేశారు. అవార్డు కింద రూ.5లక్షల నగదు అందిస్తారు. సురేఖ - ఆర్చరీ, ఖుష్బీర్ కౌర్ - అథ్లెటిక్స్, అరోకియా రాజీవ్ - అథ్లెటిక్స్, ప్రశాంతి సింగ్ - బాస్కెట్‌బాల్, లైష్రాం దేబేంద్రోసింగ్ - బాక్సింగ్, చటేశ్వర్ పూజరా - క్రికెట్, హర్మన్‌ప్రీత్ కౌర్ - క్రికెట్, ఓయినమ్ బెంబెందేవి - ఫుట్‌బాల్, ఎస్ఎస్‌పి చౌరాసియా - గోల్ఫ్, ఎస్‌వి సునీల్ - హాకీ, జస్వీర్‌సింగ్ - కబడ్డీ, ప్రకాశ్ - షూటింగ్, అమల్‌రాజ్ - టేబుల్ టెన్నిస్, సాకేత్ మైనేని - టెన్నిస్, సత్య వ్రత్ కడియన్ - రెజ్లింగ్, మరియప్పన్ తంగవేలు - పారా అథ్లెట్, వరుణ్ సింగ్ భాటి - పారా అథ్లెట్

ధ్యాన్‌చంద్..

క్రీడా రంగానికి విశేష సేవలు అందించినవారికి ఈ జీవిత సాఫల్య పురస్కారాన్ని బహూకరిస్తారు. ఈ అవార్డు కింద రూ.5 లక్షల నగదు అందజేస్తారు. భూపేంద్రసింగ్ - అథ్లెటిక్స్, సయ్యద్ షహీద్ హాకీం - ఫుట్‌బాల్, సుమరాయ్ టెటె - హాకీ

కెసిఆర్‌కి 'గ్లోబల్ అగ్రికల్చర్ లీడర్‌షిప్'



తెలంగాణ ముఖ్యమంత్రి కె.చంద్రశేఖరరావు ప్రతిష్ఠాత్మక గ్లోబల్ అగ్రికల్చర్ లీడర్‌షిప్- 2017 అవార్డుకు ఎంపిక య్యారు. తెలంగాణలో రైతులు, వ్యవసాయరంగం అభివృద్ధికి సీఎం తీసుకొంటున్న చర్యలు, రైతుల సంక్షేమానికి చేసిన విశేష సేవలకు ఈ అవార్డు దక్కింది. రైతులకు దాదాపు 17 వేల కోట్ల రుణాలు మాఫీ చేశారు. ఎరువుల కొనుగోలుకు ఎకరానికి ప్రతి పంట కాలానికి రూ.నాలుగు వేలు అందించడం వంటి నూతన పథకాలను ప్రవేశపెట్టారు. 2008లో 'ఇండియన్ కౌన్సెల్ ఆఫ్ ఫుడ్ అండ్ అగ్రికల్చర్' ఈ అవార్డును ఏర్పాటు చేసింది. 2009లో స్వామినాథన్, 2011లో శరద్‌పవార్, 2013లో రమణ్‌సింగ్, 2014లో ప్రకాశ్‌సింగ్ బాదల్, 2015లో అఖిలేష్ యాదవ్, 2016లో శివరాజ్‌సింగ్ చౌహాన్, రతన్ టాటాలకు ఈ అవార్డును అందించారు.

ఐఐసీటీ శాస్త్రవేత్తలకు 'నైనా సక్సేనా'

హైదరాబాద్‌కు చెందిన ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కెమికల్ టెక్నాలజీ సంస్థకు చెందిన శాస్త్రవేత్తల బృందానికి ప్రతిష్ఠాత్మక నైనా సక్సేనా అవార్డు దక్కింది. సామాజిక సంక్షేమం, పారిశ్రామిక పురోగతి కోసం మెంబ్రేన్ టెక్నాలజీని వృద్ధి చేయడంలో చేసిన కృషికి ఖరగ్‌పూర్ ఐఐటీ 'నైనా సక్సేనా ఎక్సలెన్స్ ఇన్ టెక్నాలజీ అవార్డు- 2017'ను అందజేసింది. కెమికల్ ఇంజనీరింగ్ విభాగం ముఖ్య శాస్త్రవేత్త శ్రీధర్ ఆధ్వర్యంలోని బృంద సభ్యులు పావని వాద్యా, సిద్ధార్థ మాలిక్, వైవిఎల్. రవికుమార్, గోవర్ధన్, చంద్రశేఖర్ ఈ పురస్కారాన్ని అందుకొన్నారు. ఔషధ, ఉక్కు, వస్త్ర, పెట్రో కెమికల్ విభాగాల్లో అవసరమయ్యే ఎలక్ట్రోడయాలసిస్, నానోఫిల్ట్రేషన్ ప్లాంట్లను రూపొందించడంలో ఈ బృందం కీలకంగా వ్యవహరించింది. సామాజిక సంక్షేమంలో భాగంగా 14 అధునాతన ఆర్వో ప్లాంట్లను వీరు రూపొందించారు.

కపిలవాయి లింగమూర్తికి 'దేవులపల్లి'

దేవులపల్లి రామానుజరావు పురస్కారానికి ప్రముఖ కవి పండితుడు, పరిశోధకుడు కపిలవాయి లింగమూర్తి ఎంపికయ్యారు. రామానుజరావు శత జయంతిని పురస్కరించుకొని తెలంగాణ సారస్వత పరిషత్ ఈ అవార్డును అందిస్తోంది. పాలమూరు జిల్లాలో 1928లో జన్మించిన లింగమూర్తి కవితలు, గీతాలు, వచనాలు, శతకాలు, కావ్యాలు, నాటకాలు, స్థల చరిత్రలు, బాల సాహిత్యం వంటి అనేక ప్రక్రియల్లో శతాధిక గ్రంథాలు రచించారు.

స్వయం ఉపాధి

ఫైబర్ సిమెంట్ బోర్డులు



మైనంపాటి శ్రీనివాసరావు
బిజినెస్ కన్సల్టెంట్
సెల్: 9866119816

సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధితో వివిధ రంగాల్లో నూతన ఉత్పత్తుల ఆవిష్కారం సర్వ సాధారణమైంది. ఇదే కోవలో భవన నిర్మాణ రంగం కూడా విభిన్నమైన ఉత్పత్తులకు నాంది పలికింది. కృత్రిమ ఇసుక, కృత్రిమ కంకర, కృత్రిమ చెక్క బోర్డులు, యుపివిసి ద్వారబంధాలు, తలుపులు, ఎఎసి బ్లాకులు వంటి అనేక రకాలు తరాల నాటి సంప్రదాయ ఉత్పత్తులకు ప్రత్యామ్నాయాలుగా వాడుకలోకి వచ్చాయి. అలాగే ప్రస్తుతం నిర్మాణ రంగంలో పర్యావరణానికి అనుకూలంగా ఉండే ఫైబర్ సిమెంట్ బోర్డులు వచ్చి చేరాయి.

ఫైబర్ సిమెంట్ బోర్డులు: పోర్టులాండ్ సిమెంట్, ఫ్లైయాష్, రంపపు మిల్లు పొట్టు/ చెక్కపొడి, ఉడ్ పల్ప్, సిలికా / క్వార్ట్జ్ పొడి, ఇసుక, కొన్ని రసాయనాలను నిర్ణీత నిష్పత్తిలో బాగా కలిపి 4, 6, 8, 10, 12, 14, 16 మిల్లీ మీటర్ల మందంతో బోర్డులు తయారు చేస్తారు. వీటిని నునుపుగా ఉండేలా



వివిధ డిజైన్లలో సిమెంటు రంగు/ ఇతర రంగుల్లో కూడా తయారు చేస్తున్నారు. సాధారణంగా ఈ బోర్డులు 122 సెం.మీ. వెడల్పు, 244 సెం.మీ. పొడవుతో ఉంటాయి. అవసరాన్ని బట్టి పొడవు / వెడల్పులను మార్చుకోవచ్చు.

లక్షణాలు: ● నీటిని పీల్చుకొనే లక్షణం తక్కువగా ఉంటుంది. త్వరగా ఎండుతుంది. ● మంటలను తట్టుకొనే లక్షణాలు ఉంటాయి. ● పర్యావరణానికి హాని చేకూర్చే ఆస్‌బెస్టాస్‌కు ప్రత్యామ్నాయంగా వినియోగించవచ్చు. ● ధృఢంగా ఉండి దీర్ఘకాలం మన్నికతో ఉంటాయి. ● మేకులు కొట్టడానికి, సిమెంట్‌తో అతికించడానికి అనుకూలంగా ఉంటాయి. ● వాతావరణ పరిస్థితులను తట్టుకొని నిలబడతాయి. ● శబ్దాన్ని, వేడిని ప్రసరించవు. అంటే ఇన్సులేటర్‌గా పనిచేస్తాయి. దీని వల్ల భవన విద్యుత్ ఆదా అవుతుంది. ● వీటి అమరిక వల్ల భవనం లోపలి, బయటి భాగాలు అందంగా, రిచ్‌గా కనిపిస్తాయి.

వినియోగం: ● ఫైబర్ సిమెంట్ బోర్డులను భవనం లోపలి భాగాల్లో ప్లైఉడ్‌కు ప్రత్యామ్నాయంగా వినియోగించవచ్చు. అరల విభజనకు వాడవచ్చు. ● కిచెన్, బాత్ రూమ్స్‌లో టేబుల్ టాప్‌గా వాడవచ్చు. ● గోడల ప్లాస్టరింగ్‌కు బదులు వీటిని అమర్చడం ద్వారా భవన లోపలి భాగాలను అందంగా మార్చవచ్చు ● నేలమీద టైల్స్ వేయడానికి ముందు ఈ బోర్డులను పరచి వాటిపై ఉడెన్ టైల్స్, సిరామిక్ టైల్స్ అతికించవచ్చు. ● వాణిజ్య ప్రదేశాల్లో తక్కువ మందం పార్టిషన్స్ కోసం ఇనుప లేదా చెక్క చట్రాల్లో ఈ బోర్డులను బిగించి తక్కువ ఖర్చుతో కేబిన్స్ ఏర్పరచవచ్చు. ● రూఫ్ సీలింగ్ కోసం వీటిని వాడవచ్చు ● భవనం లోపలి గోడలకు సగం వరకు లేదా మొత్తంగా వీటిని అంటించవచ్చు. ● ప్రి ఫ్యాబ్రికేటెడ్ గృహాల నిర్మాణంలో విస్తృతంగా వాడవచ్చు. ● భవనం బయటి గోడలకు వీటిని అతికించడం ద్వారా గోడలను వాతావరణ ప్రభావ మార్పుల నుంచి రక్షించడమే కాకుండా ఆకర్షణీయంగా కనిపించేలా ఉంచవచ్చు. ● అన్ని రకాల భవన నిర్మాణాల్లో అంటే నివాస గృహాలు, కార్యాలయాలు, వాణిజ్య భవనాలు, షాపింగ్ కాంప్లెక్స్‌లు, హోటళ్లు, వంటి అన్ని రకాల భవన నిర్మాణాలకు ఈ బోర్డులను వినియోగించవచ్చు.

యంత్ర పరికరాలు: ఆటోమేటిక్ ఫైబర్ సిమెంట్ బోర్డ్ ప్రొడక్షన్ ప్లాంట్, బోర్డ్ కటింగ్ పరికరాలు, లిఫ్టింగ్ యంత్రాలు, ఇతర పరికరాలు

ముడి పదార్థాలు

● పోర్టులాండ్ సిమెంట్ ● ఫ్లైయాష్ ● రంపపు పొట్టు ● ఇసక ● సిలికా పొడి ● రసాయనాలు

తయారీ: నిర్ణీత నిష్పత్తిలో ముడి పదార్థాలను నీటితో కలిపి జావగా తయారుచేసి మౌల్డ్‌లో వేసి బోర్డులను తయారు చేస్తారు. తరవాత వీటిని ఆటో క్లేవ్‌లో ఉంచి స్టీమ్ ద్వారా తేమ తొలగిస్తారు. గోదాములో భద్రపరచి మార్కెట్‌కు తరలిస్తారు.

మార్కెటింగ్: ఈ బోర్డులను ప్రధానంగా భవన నిర్మాణంలో మాత్రమే కాకుండా గృహ, పారిశ్రామిక, వాణిజ్య, ప్రభుత్వ, ప్రైవేటు రంగాల్లోని నిర్మాణదారులకు వీటిని మార్కెట్ చేయాల్సి ఉంటుంది. ఫ్యాక్టరీలు, గోదాములు, స్టోర్ కాంప్లెక్స్‌లు, హెల్త్ క్లబ్స్, సూపర్ మార్కెట్లు, మల్టీప్లెక్సులు, గృహ సముదాయాలకు వీటిని విస్తృతంగా వినియోగించవచ్చు. కాబట్టి భవన నిర్మాణదారులు, కాంట్రాక్టర్లును టార్గెట్ చేసి డైరెక్ట్ మార్కెటింగ్ పద్ధతిలో అమ్మకాలు జరుపుకోవాల్సి ఉంటుంది.

పరిశ్రమ వివరాలు:

ఉత్పత్తి సామర్థ్యం: రోజుకు 2,000 బోర్డులు(122 ̥ 244 సెం.మీ)


పరిశ్రమ వ్యయం: రూ.650 లక్షలు(రూ.6.50 కోట్లు)

What is the total number of...

QUANTITATIVE APTITUDE

Direction (1-5): Study the following bar graph and table carefully and answer the given question.

Bar graph shows the number of employees working in YES & YES Publication in different departments and table shows the ratio between male and female employees



Departments	Male	Female
Content	7	18
Typing	2	3
Account	7	8
Production	2	3
Selling	19	6
HR	4	8

1. What is the total number of males working in all the departments together?
(1) 755 (2) 925 (3) 988 (4) 784 (5) None of these

2. What is the number of females working in the HR department?
(1) 458 (2) 428 (3) 436 (4) 400 (5) None of these

3. What is ratio between the total number of males working in the Production department and Selling department?
(1) 8 : 19 (2) 18 : 7 (3) 14 : 15 (4) 17 : 8 (5) None of these

4. In which department is the lowest number of Females working?
(1) Content (2) Production (3) HR (4) Account (5) None of these

5. What is the total number of employees from all the departments together in YES & YES Publication?
(1) 1500 (2) 1575 (3) 1525 (4) 1625 (5) None of these

6. A man borrows ₹ 3000 at rate of 10% compounded annually. At the end of each year, he pays back ₹ 1000. How much amount should be pay at the end of the 3rd year to clear all his dues?
(1) ₹1583 (2) ₹1789 (3) ₹1600 (4) ₹1683 (5) None of these

7. How many 4 letter words with or without meaning can be formed out of the letters of the word, 'LOGARITHMS', if repetition of letters is not allowed?
(1) 40 (2) 400 (3) 5040 (4) 2520 (5) None of the above

8. In a lottery, there are 10 prizes and 25 blanks. A lottery is drawn at random. What is the probability of getting a prize?
(1) $\frac{1}{10}$ (2) $\frac{2}{5}$ (3) $\frac{2}{7}$ (4) $\frac{5}{7}$ (5) None of these

9. How many five-digit numbers can be formed using the digits 2, 3, 8, 7, 5 exactly once such that the number is divisible by 125?
(1) 0 (2) 1 (3) 4 (4) 3 (5) 5

10. Bipin invested ₹ 1,50,000 in a business. After 5 months, Lucky invested ₹ 6,25,000 in the same business while Bipin invested an additional ₹ 3,00,000. Due to its rising popularity, Jawed also invested ₹ 5,00,000 in the same. If the profit earned at the end of one year by Bipin is ₹ 37,440 and by Lucky is ₹ 42,000, then find the profit earned by Jawed.
(1) ₹ 25,200 (2) ₹ 28,800 (3) ₹ 31,200 (4) ₹ 32,200 (5) ₹ 34,280

Direction (11-15): In the following question two equations I and II are given. Solve the equations and answer the questions.

Give Answer if
(1) $x > y$ (2) $x \geq y$ (3) $x < y$ (4) $x \leq y$
(5) $x = y$ or Relation between x and y cannot be established.

11. I. $\sqrt{1225x} + \sqrt{4900} = 0$
II. $(81)^{1/4} y + (343)^{1/3} = 0$

12. I. $\frac{18}{x^2} + \frac{6}{x} - \frac{12}{x^2} = \frac{8}{x^2}$
II. $y^3 + 9.68 + 5.64 = 16.95$

13. I. $\frac{(2)^5 + (11)^3}{6} = x^3$
II. $4y^3 = -(589 \div 4) + 5y^3$

14. I. $12x^2 + 11x + 12 = 10x^2 + 22x$
II. $13y^2 - 18y + 3 = 9y^2 - 10y$

15. I. $(x^{7/5} \div 9) = 169 \div x^{3/5}$
II. $y^{1/4} \times y^{1/4} \times 7 = 273 \div y^{1/2}$



B. Krishna Kishore
Senior Faculty
Dimensions Coaching Centre, Guntur.

RRB, PO's & Clerks Special

Answers With Explanation

(1-5) :

1. (3) Required total
$= \frac{100}{25} \times 7 + \frac{200}{5} \times 2 + \frac{300}{15} \times 7 + \frac{400}{5} \times 2 + \frac{500}{25} \times 19 + \frac{600}{12} \times 4$
$= 28 + 80 + 140 + 160 + 380 + 200$
$= 988$

2. (4) Required no. of female in HR department
